అద్భుతమైన చికిత్స
దురభ్యాసాలకులోనై ధాతునష్టం చెంది, దాంపత్యసౌఖ్యం అనుభవించలేనివారు
15 నుపై స్థాంపుపంపి, సంప్రదించండి.
డాక్టర్-ఎ.పూర్ణచంద్రరావు, N.D.F.N.F.U. (Ceylon)
సెక్సుస్పెషలిస్టు
నాగేశ్వరరావు పంతులురోడ్డు
గాంధీనగరం — విజయవాడ-3.

101795

స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం,ఏ

శ్రీ సుప్రసిద్ధ మహా పుణ్యక్షేత్రముల యాత్ర
స్పెషల్ బస్సులు ఫోన్ నెం: 74427.
శ్రీశైలం మరియు తిరుపతి ముప్పగు 49 క్షేత్రములు ది. 19-2-63 మండి ది 10-3-63 వరకు రెండు పూటలు వైశ్య భోజనంతోసహా రు. 90 ది. 9-2-63 లో నగం రుసుము మనియార్డర్ ద్వారా పంపవచ్చును.
వివరములకు: మల్లన్న సోమయ్య పంతులు
శ్రీ హనుమాన్ టెంటు హౌస్ నెం. 61
గాసుమండి, సికింద్రాబాద్.

సంపుటి 16 • సంచిక 13 | హైద్రాబాద్ 13-1-63 ఆదివారం | 6 పేజీలు 10 నయాపైసలు

కొలంబో ప్రతిపాదనలపై చర్చల తొలిఘట్టం పూర్తి

పాకిస్తాన్‌లో పెరిగిపోయిన త్యాగుడు అభ్యాసం

స్త్రీలతోపాటు 18 నుండి 25 ఏళ్ళ యువకులలో గూడా

కరాచి, జనవరి 12

పాకిస్తాన్‌లో సారాయివాడకము నూటికి నూరుపాళ్ళు పెరిగిందని రావల్పిండిలో సేకరించబడిన వివరాలవల్ల స్పష్టమవుతున్నది. పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి ఈ దేశంలో సారా భట్టీలుగూడా విపరీతంగా పెరిగినవి.

ఒక్క లాహోర్ నగరములోనే సారా పర్మిట్ కలవారు అయిదు వేలమంది ఉన్నారు. ఇక పర్మిట్లు లేక క్లబ్బులలోను, ఇండ్లలోను సారాయి త్రాగేవారి సంఖ్య ఇంకా ఎక్కువ ఉంటుంది. పశ్చిమ పాకిస్తాన్‌లో 328 సారా దుకాణాలున్నాయి. వీనిలో 180 ఒక్క కరాచి పట్టణములో ఉన్నాయి. సింధు ప్రాంతాలలో 75, పెషావర్‌లో 82, క్వెట్టాలో 82, రావల్పిండిలో 80 దుకాణాలు ఉన్నాయి.

లాహోర్‌లో సారా పర్మిట్ ఉన్నవారిలో మూడువేల ఐదువందల మంది ముస్లింలు, 852మంది ముస్లిమేతరులు ఉన్నారు. పెషావర్‌లో 851 మంది ముస్లింలు 820 మంది ముస్లిమేతరులు ఉన్నారు. సారా పర్మిటు హోల్డర్లలో స్త్రీలు మాత్రమే కాక 18 నుండి 25 సంవత్సరాల లోపువారు 82 మంది ఉన్నారు.

సూరత్ ఘర్ వద్ద బాంబు ప్రేలి ఇద్దరి మృతి

విశాఖపట్నం, జనవరి 12

ఇక్కడికి సమీపములోగల సూరత్ ఘర్ పట్టణ శివార్లలో ఒక బాంబు ప్రేలి ఇద్దరుమరణించారు. మరొకరికి తీవ్రమైన గాయాలు తగిలాయి. గత బుధవారము ఈ ప్రమాదము జరిగింది.

ఈ ప్రేలుడు సూరత్ ఘర్ పట్టణము వెలుపలగల ఒక గుడిసెలో జరిగింది. పూర్వము ఈ ప్రదేశాన్ని సైనికుల ఆయుధ ప్రయోగ అభ్యాస స్థలముగా వాడేవారట. ఈగుడిసెలో ఉన్నవారు నిప్పు వెలిగించడములో అక్కడ పాతిపెట్టబడిన బాంబు ప్రేలినదని భావించబడుతున్నది.

కాలేజి విద్యార్థులకు ఎన్.సి.సి. శిక్షణ

త్రివేండ్రం, జనవరి 12

మనదేశపు అన్నిభాగాలలో వచ్చే జూలై నుండి కళాశాల బాలురకు ఎన్.సి.సి. శిక్షణ నిర్బంధము చేయబడుతుందని నేషనల్ కేడెట్ కోర్ డైరెక్టరు జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ తెలిపారు.

జనవరి 26 వరకు రక్షణనిధి సేకరణ

వరంగల్ జిల్లాలోని పంచాయతీ సమితుల నిర్ణయం

వరంగల్, జనవరి 12

రక్షణనిధి సేకరణ విషయములో జవాహర్‌లాల్ నెహ్రూ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటికి వరంగల్ జిల్లాకు నర్పించిన నిధి సేకరణలోటా రు 12.50 లక్షలకు మించి జిల్లాలో విశాలాలు సేకరించటము జరిగింది. వరంగల్ జిల్లాలోని గ్రామీణప్రాంతాలలో రక్షణనిధివిరాళాల వసూళ్లు యింకా జరుగుచున్నవి. ఈనెల 26 వ తేదీ (రిపబ్లిక్ దినోత్సవము)వరకు రక్షణ నిధికి విరాళాలు వసూలుచేసే కార్యక్రమము నిర్వహించుటకు జిల్లాలోని పంచాయతీ సమితులు నిశ్చయించాయి.

జస్టిస్ కె.వి. గోపాల కృష్ణన్ నాయర్

ఆంధ్రా హైకోర్టు న్యాయమూర్తిగా నియామకం

న్యూఢిల్లీ, జనవరి 12

జమ్మూకాశ్మీర్ స్టేట్ హైకోర్టులో న్యాయమూర్తిగావ్యవహరిస్తున్న శ్రీ కె.వి. గోపాలకృష్ణన్ నాయర్ ను ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తిగా రాష్ట్రపతి జరిపి చేసినట్లు నిన్న రాత్రి యిక్కడ విడుదలైన అధికార ప్రకటనవల్ల తెలుస్తున్నది.

నాలుగేళ్ల ఆయుర్వేద వైద్యవిద్యా తరగతులు

పాఠ్యక్రమము తయారీకి సంఘం నియామకం

న్యూఢిల్లీ, జనవరి 12

శుద్ధ ఆయుర్వేద వైద్య తరగతులకు పాఠ్యక్రమం రూపొందించడానికి భారత ప్రభుత్వము ఒక సంఘాన్ని నియమించిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక పత్రికాప్రకటనలో తెలియజేసింది. గత అక్టోబరులో మహాబలేశ్వర్‌లో జరిగిన కేంద్ర ఆరోగ్య విద్యాసమితి సమావేశంలో ఇందుకు ఒక సంఘాన్ని నియమించాలని నిర్ణయించింది.

అందులో యింకా యీ వివరాలున్నాయి.

నాలుగేళ్లకు పైబడిన కాలానికి ఆయుర్వేద వైద్యవిద్యా తరగతులకు యీ సంఘం పాఠ్యక్రమము రూపొందిస్తుంది.

ఈ సంఘానికి గుజరాతు రాష్ట్ర ఆరోగ్య, కార్మికశాఖ మంత్రి శ్రీ ఎమ్.వి. వ్యాస్ అధ్యక్షులు. ఇందులో మరో యిద్దరుగురు సభ్యులున్నారు.

ఈ యేడాది మార్చి 15వ తేదీలోగా యీ పాఠ్యక్రమాన్ని రూపొందించి, ప్రభుత్వానికి సమర్పించవలసిందని యీ సంఘాన్ని కోరడమయింది.

స్వేచ్ఛా ప్రయాణపు టిక్కెటు

ఈ నెల 14 నుంచి నగర బస్సు సర్వీసుల్లో యేర్పాటు

హైదరాబాద్, జన 12

జంటనగరాలలోని బస్సులపై ప్రయాణించే పౌరులకు సంక్రాంతి కానుకగా నగరములోని బస్సు సర్వీసులలో స్వేచ్ఛా ప్రయాణపు టిక్కెట్లను యీ నెల 14 వ తేదీ నుంచి ప్రవేశపెడుతున్నట్లు ఆర్. టి. సి. సంస్థ ఒక ప్రకటన చేసింది.

ఈ టిక్కెట్లు అన్ని ఆదివారాలలోను నెలవులలోను అమ్మబడతాయి. బస్సులపై స్వేచ్ఛా ప్రయాణము జేయు పెద్దవారివద్ద విడి విడిగా పూర్తి టిక్కెట్టుచార్జీలకన్నా పైసలు వసూలు చేయబడతాయి. చిన్నవారివద్ద విడి విడిగా అర్ధ టిక్కెట్టు చార్జి వసూలు చేయబడుతుందని ప్రకటనలో తెలుపబడినది. ఈ టిక్కెట్లు చార్మినార్ అప్జల్‌గంజ్, రాణిగంజ్ సికింద్రాబాదు స్టేషన్ వద్ద ఆదివారాలందు నెలవుదినాలందు అమ్మబడతాయి.

చెవిటివారికి స్కూలరు షిప్పులు

హైదరాబాదు, జనవరి 12

హైదరాబాదులోని ప్రభుత్వ లలిత కళలు, శిల్ప కళాశాలలోని పెయింటింగ్ సర్టిఫికెటు కోర్సులోని చెవిటి విద్యార్థిని కుమారి అనూరాధాకు 1962-63 వ సంవత్సరము భారత ప్రభుత్వస్కాలరు షిప్పును ఇవ్వడానికి నిశ్చయించారు. యీ స్కాలరుషిప్పునకు సంబంధించిన నియమనిబంధనలను అభ్యర్థినికి భారతప్రభుత్వము నేరుగా తెలుపుతుంది. ఇతర దరఖాస్తులను నిరాకరించడము జరిగింది.

నేటితో సంప్రదింపులు సమాప్తం కావచ్చు

చర్చల సరళిపై ఘనా ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రతినిధుల ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 12

ఇండియా-చైనా సరిహద్దువివాదాన్ని సంప్రదింపులద్వారా పరిష్కరించేందుకై సిద్ధంచేయబడిన కొలంబో ప్రతిపాదన మీద ప్రధాని నెహ్రూతో శ్రీమతి సిరిమావో బండారునాయకే ఐక్య అరబ్ రిపబ్లికు ప్రతినిధి అలిసబ్రి ఘనాప్రతినిధి ఒఫోరిఆట్టా సంప్రదింపుల జరిపారు.

నేడు రెండుగంటలసేపు జరిగిన ఈ సంప్రదింపులు రేపటితో పూర్తి అవుతాయని తలచబడుతున్నది.

తగు అనువగు సమయము వరకు ఈ సంప్రదింపుల వివరాలు రహస్యంగా ఉంచాలని అంగీకరింపబడినా నేటి సమావేశానంతరము ఘనా అరబ్ రిపబ్లిక్ ప్రతినిధులు "కొంతఅభివృద్ధి" కాన్పించినటుల ఆశాభావాన్ని కలిగించారు.

యూనివర్సిటీ మహిళా సంఘ సమావేశములో మాట్లాడుతూ శ్రీమతి బండారునాయకే తగు అనుకూల ఫలితాలతో రెండురోజులలోగా తాము భారతదేశమునుండి వెళ్లగలమని అభిప్రాయపడుతున్నట్లు తెలిపారు.

నేటి సమష్టి సమావేశానంతరము ప్రతి రాష్ట్ర ప్రతినిధులు కలుసుకోగా నిలోన్ ప్రధాని రోబరోఅకూ తమకు ఈ వివాద పరిష్కారాన్ని గూర్చి యెక్కువ ఆశ కనబడుతున్నదన్నారు. ఒఫోరిఆట్టాగూడా అట్టి అభిప్రాయాన్నే వ్యక్తము చేశారు. ప్రధాని నెహ్రూతో ప్రతిరాష్ట్ర ప్రతినిధులు కలుసుకోగా యెట్టి అభిప్రాయాన్ని వెల్లడించడానికి నిరాకరించారు. రేపుగూడా తాము సమావేశమవుతున్నట్లు మాత్రము తెలిపారు.

నేటి సమావేశములో భారత ప్రభుత్వవాణిజ్య హోం మంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి, న్యాయ మంత్రి ఎ. కె. సేన్, దేశ వ్యవహారాల మంత్రాంగ స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్, విదేశీ వ్యవహారాల మంత్రాంగ ప్రధాన కార్యదర్శి ఆర్. కె. నెహ్రూ, మంత్రి మండలి కార్యదర్శి ఎస్.ఎస్. ఖేరా, విదేశాంగ కార్యదర్శి ఎం. కె. దేశాయి, చారిత్రక విభాగ డైరెక్టర్ డాక్టర్ ఎస్. గోపాల్, సైనిక విభాగ డైరెక్టర్ ఎస్.బి. మీనన్ పాల్గొన్నారు.

ఈ సమష్టి సమావేశంలో పాల్గొనడానికి తొలుత ఘనా న్యాయమంత్రి ఒఫారి ఆట్టా వచ్చారు. ఈతని వెంట ఘనా విదేశ వ్యవహారాల ఉపమంత్రి ఎ. కె. పుస్లాంపు ఘనా విదేశ వ్యవహారాల మంత్రాంగ ప్రధాన కార్యదర్శి ఆర్, ఎం. ఆర్వి వచ్చారు. ఒఫారి ఆట్టా తర్వాత నిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో నిలోన్ మంత్రిమండలిలో పోర్టుఫోలియోలేని మంత్రి ఫెలిక్సు బండారు నాయకే బర్మాలోని నిలోన్ రాయబారి జి. ఎస్. పేరిస్ వచ్చారు. ఆతర్వాత అలిసబ్రివచ్చారు. ఆతని వెంట ముస్తఫా కమాల్ మోర్తగేభారతదేశములోని యు.ఎ.ఆర్. రాయబారి అహ్మద్ హసన్ ఎల్ ఫికి వచ్చారు.

వీరందరికి విదేశ వ్యవహారాల మంత్రాంగమువద్ద ఆర్.కె. నెహ్రూ, ఎమ్. కె. దేశాయి స్వాగతము చెప్పి కాన్ఫరెన్స్ హాలులోనికి తీసుకోపోయారు.

ఈసమష్టి సమావేశానికి ముందుగా ఢిల్లీలోని ఐక్య అరబ్ రాయబారి ఇంట శ్రీమతి బండారునాయకే అలిసబ్రి ఒఫారి ఆట్టా సమావేశమై ప్రధాని నెహ్రూతో తాము విడిగా మాట్లాడిన అంశాల తెలుపుకున్నటుల తెలుస్తున్నది. సమావేశానంతరము ప్రధాని నెహ్రూను కొలంబో ప్రతిపాదనలగూర్చి ఇప్పుడు స్పష్టమైన అభిప్రాయము ఏర్పడి ఉండవచ్చునని అడుగగా? వారి వివరణల విన్న తర్వాత ఆ ప్రతిపాదనలు స్పష్టముగా తెలువడములో సందేహములేదు అని అన్నారు.

నేటి సమావేశానికి ముందు శ్రీమతి అక్కీమీనన్ను చైనా మరియు చారిత్రిక విభాగాల డైరెక్టర్లతోను నిలోన్ ఘనా ప్రతినిధివర్గాల సభ్యులు సంప్రదించారు. దేశ పటాలు మరియు పత్రాల సహాయముతో చైనా దురాక్రమణపై భారత ప్రభుత్వ వైఖరిని కొలంబో ప్రతిపాదనలను పరిశీలించినటుల తెలుస్తున్నది.

ప్రధానితో అలిసబ్రి సమావేశం

శ్రీ అలిసబ్రి నేడు యిక్కడికి వచ్చిన వెంటనే ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకొని కొలంబోలో జరిగిన రెండేశాల మహా సభలో చేసిన ప్రతిపాదనలపై ఒక గంట సేపు సంభాషణలు జరిపారు. ప్రధాని శ్రీ నెహ్రూతో సంభాషణలు జరిపిన అనంతరం శ్రీ సబ్రి విలేఖరులతో మాట్లాడుతూ తాముఉభయుల మధ్య నడచిన సంభాషణలు ప్రారంభ దశలోవున్నాయన్న అభిప్రాయాన్ని వెల్లడించారు.

కొలంబో మహాసభలో చేసిన ప్రతిపాదనలపై మీరేమైనా కొన్ని వివరణలు యివ్వటం జరిగిందా అన్ని విలేఖరుల ప్రశ్నకు ఐక్య అరబ్ రిపబ్లిక్ రాజకీయవేత్త అవునని జవాబు చెబుతూ కొన్ని ప్రారంభపు వివరణలు యివ్వటం జరిగిందన్నారు. అవి యేలాంటి వన్నది తాము వెల్లడిచేయజాలమన్నారు.

పాకిస్తాన్‌లో బంగారంధర

కరాచి, జనవరి 12

కరాచిలో నిన్న బంగారము ధరతులానికి 9-50 పైసలు పడిపోయింది. ఇచ్చట తేజాబు బంగారము తులము రు. 128 ఉండెను. అది రు. 119-50 పైసలకు తగ్గింది.

రక్షణ దళాలకు కానుకలు

రైలుఖర్చుల మినహాయింపు

హైదరాబాదు, జనవరి 12

న్యూఢిల్లీలోని రాష్ట్రపతిభవన్, కేంద్ర పౌర మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ పేర గూడ్సు, పార్సల్, ప్యాసింజర్ రైళ్ళలో పంపే రక్షణదళాలకు నిర్దేశించబడిన కానుకల పార్సిళ్ళను-(చెడిపోయేపదార్థాలు మినహా-) రైలుఖర్చులులేకుండా ఉచితంగా తీసుకెళ్ళాలనే కోర్టు నిర్ణయాన్ని భారతప్రభుత్వ రైల్వేమంత్రిత్వ-(రైల్వేబోర్డు-)శాఖ, భారతరైల్వేల అన్ని జనరల్ మేనేజర్లకు తెలియజేసిందని న్యూఢిల్లీలోని కేంద్ర పౌర మండలి తెలియజేసింది.

ఇదివరకే బుక్ చేయబడిన, చేరవేయకుండా ఉన్న పార్సిళ్ళ-(చెడిపోయే పదార్థాలుమినహా-)కు కూడా యీ రాయితీ వర్తిస్తుంది. యీ రాయితీదృష్ట్యా, కేంద్ర పౌర మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీపేర పౌర రక్షణ దళాలకుపంపే కానుకల పార్సిళ్ళకు ఎట్టి రుసుము చెల్లించాల్సిన అవసరము లేదు.

పాకిస్తాన్‌కు చైనా మంగలుల ప్రతినిధి వర్గం!

కరాచి, జనవరి 12

పాకిస్తాన్‌కు త్వరలో చైనా మంగలుల ప్రతినిధివర్గం ఒకటి రాగలదట.

పాకిస్తాన్ మంగలుల సంఘ ప్రతినిధి ఇస్లామ్‌సాల్మాని నేడు ఈ విషయాన్ని వెల్లడిచేశాడు. చైనా మంగలుల ఆదేశ ప్రజల వాస్తవ రాయబారులని వారు రావడమువల్ల ఉభయ దేశాల సంబంధాలు ఇంకా బాగుపడగలవని ఈతను అన్నాడు. చైనా ప్రధాని చౌ ఎన్ లే మాల్ పేటుంగ్‌కు ఎవరు క్షౌరం చేస్తారో వాళ్ళను చూడాలని పాక్ మంగలులకు తూహాల పడుతున్నారని ఈతను చెప్పాడు. రెండు దేశాల మంగలులు పరస్పరము కలుసుకొని తమకర్మకు సంబంధించిన సాంకేతిక విజ్ఞానాన్ని తెలుపుకొన్న ఈ కార్యాచారము ఇంకా అభివృద్ధి పొందవచ్చని గూడా ఈతను ఆశించాడు.

మునిసిపల్ స్పెషలాఫీసర్ల పదవీకాలం పొడిగింపు

హైదరాబాదు, జనవరి 12

ఈ క్రింద పేర్కొన్నమునిసిపాలిటీల ప్రత్యేకాధికార్ల పదవీకాలాన్ని వారిపదవిగడువుముగిసిన తేదీలనుంచి 1963 డిసెంబరు 31వ తేదీవరకు కానీ ఎన్నికలయిన కౌన్సిలు అధికారములోకి వచ్చేవరకు కానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్తర్వు చేసింది.

1. గుంటూరు 31-12-1962; 2. ఖమ్మపరము 17-4-1963; 3. విశాఖపట్నము 6-4-1963; 4. మదనపల్లి 31-3-1963; 5. తుని 28-2-1963, 6. రామచంద్రాపురము 28-2-1963

నెహ్రూ చెడిన చైనాతో సంప్రదింపులు

ఎంతకష్టమో తాము గ్రహింపగలమని సిలోన్ ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 12.

శ్రీమతి సిరిమావో బండారునాయకే ఈనెల 15 న బొంబాయి మీదుగా కొలంబో వెళ్లిపోగలరని తలచబడుతున్నది.

జనవరి 14 వ తేదీకయి ఏర్పాటు చేయబడిన వీరి చండీఘర్ భాక్రానంగల్ సందర్శన కార్యక్రమము రద్దుచేయబడింది.

పరిపంచ శాంతి ప్రయోజనాల దృష్ట్యా ఇండియా - చైనా సరిహద్దు వివాదము సంప్రదింపుల ద్వారా పరిష్కారము కావాలని సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే కోరారు.

సిలోన్, ఐక్యఅరబ్ రిపబ్లిక్, ఘనా న్యాయమంత్రుల గౌరవార్థము ప్రధాని నెహ్రూ యిచ్చిన విందులో పాల్గొంటూ వీరు అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి యుద్ధము సైనిక కూటాలు పరిష్కారాన్ని సాధించలేవని తటస్థ రాజ్యాలలో మేటిగా భారతదేశము ప్రకటించినదని పరిపంచ రాజకీయాలలో తటస్థ విధానము బలమైన శక్తిగా ఉండాలంటే భారతదేశమే ముందుకు రావాలని ఈ ఆవశ్యకతను ఇండియా గ్రహించగలదని తాము ఆశిస్తున్నామన్నారు. రెండు గొప్ప రాజ్యాల స్నేహసంబంధాలు పూర్తిగా చెడిపోయే గనిష్టస్థితికి వచ్చిన తరువాత సంప్రదింపుల సాగించడము మంచిపద్ధతి అనిపించదని ఇట్టి పర్యవసానాలు సంప్రదింపులకు దిగడము యెంత సష్టమైన అంశమో తాము ఎరుగుదుమన్నారు. కాని అసలు సంప్రదింపులనే వర్జించడమువల్ల ఇంకా అనర్థాలు పెరుగగలవన్నారు వీరు. "మీ సమస్యల పరిష్కారం చేయడము మా పనికాదు. ఇండియా-చైనా లే ముఖాముఖి సంప్రదింపులద్వారా తమ వివాదాల పరిష్కరించుకోవాలి. ఉభయ దేశాలు గౌరవప్రదముగా తర్కాలు ప్రారంభించడానికయి రెండు రాజ్యాల స్నేహతలముగా కృషి చేయగలము" అని వివరించారు శ్రీమతి బండారునాయకే.

మంత్రి శ్రీగురుమూర్తికి బంగారుతులాభారం

హైదరాబాదు, జనవరి 12

రాష్ట్ర కార్మిక రవాణా మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తిని బంగారముతో తూచి అర్థభాగాన్ని జాతీయ రక్షణనిధికి ఇవ్వాలని సికింద్రాబాదు నగర ప్రముఖులు నేడు నిర్ణయించారు. ఈ నగర ప్రముఖుల సమావేశానికి శ్రీ కె. యస్. నారాయణ ఎం.ఎల్.ఏ. అధ్యక్షత వహించారు. ఇందుకుగాను ఒక కమిటీ ఏర్పరచబడింది.

బ్రిటన్ నుండి చైనాకు 14 విమానాలు

లండన్, జనవరి 12

బ్రిటన్ నుండి పెకింగ్ ప్రభుత్వం 14 విమానాల కొంటున్నది. ఈ విమానాల బ్రిటిష్ ఓవర్ సీస్ ఎయిర్ వేస్ కార్పొరేషన్ అమ్ముచున్నది. చైనా వైమానిక నిపుణులు కొందరు బ్రిటన్ వచ్చి ఈ విమానాల పరిశీలించారు గూడా.

కరాచి, జన 12

పాకిస్తాన్ మాజీ ప్రధాని హెచ్. ఎస్ సుహ్రావర్దీకి నిన్న మెదడులో రక్తనాళాల ప్రేలుడు వ్యాధి సంభవించినది. వీరి పరిస్థితి నిన్నటి కన్నా నేడు కొద్దిగా మెరుగైనది. సుహ్రావర్దీ వయస్సు 71 సంవత్సరాలు.

పాకిస్తాన్‌కు సోవియట్ ఆర్థిక సహాయం

కరాచి, జనవరి 12

పాకిస్తాన్‌కు ఎట్టి షరతులు లేకుండా సోవియటు యూనియన్ ఆర్థిక సహాయాన్ని ఇవ్వదలుస్తున్నదని "డాన్" పత్రిక వ్రాస్తున్నది. దీనికి వాందిగా మాస్కో రావల్పిండిలకు ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలకు వెళ్ళి వ్యాపార సంబంధాల పెంచు కుంటాయని ఈపత్రిక తెలుపుతున్నది.

1962 మార్చిలో జరిగిన ఒప్పందం క్రింద పాకిస్తాన్‌లో మా వెగసుల అన్వేషణకు సోవియటు యూనియన్ తోడ్పడుతున్నది.

రు. 356 వేల బంగారు బాండ్లు

పాంబన్, జనవరి 12

గోవా వ్యాపారస్తు డొకడు రు. 356 వేల విలువచేసే బంగారు బాండ్లు కొన్నాడు. ఈతని పేరు జి.వి. కామత్. ఈతను 66.5 కిలోగ్రాముల బంగారాన్ని బాండ్లలో పెట్టాడు.

గూడ్సు బండి-ట్రక్కు ఢీ

ట్రక్కు డ్రైవర్ మృతి

గ్వాలియర్, జన 12

లోంకాయి అగ్రా రోడ్డుపై ఒక లెవల్ క్రాసింగ్ వద్ద గూడ్సు బండి మరియు ఒక శకటం ఢీ కొన్నందువల్ల రైలు పట్టాలు తప్పినవి. మోటారు శకటం డ్రైవరు చని పోయాడు. కామోర్ గామ్ సమీపంలో ఈ సంఘటన నిన్న ఉదయం జరిగినది.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం
హైదరాబాద్.
1 జనవరి నుండి 10 ఫిబ్రవరి 1963 వరకు
మన జవాన్లకు దుస్తులు ఇతర సామాగ్రి
మన సైనికులు వారి కుటుంబాలకై దుస్తులు ఇతర సామాగ్రి సేకరణకు ఎగ్జిబిషన్ గ్రౌండ్ పవిలియన్ వద్ద ప్రదర్శన రక్షణ కృషి కమిటీ ఒక స్టాలును ఏర్పరచినది. ప్రజలు ఈ దిగువ రకపు దుస్తులను స్టాలులో ఇవ్వవచ్చును.
ఉన్నిదుస్తులు:- జర్సీలు పరిమాణము 38"/ 38"/ 40" పొడవు 28"/ 28..
సాక్స్:- 10-11" గ్లోవ్‌స్ 8-8½ స్కార్ఫులు లేక మఫ్లర్‌లు 48" × 9".
శ్యాప్ కాంఫోర్టర్లు లేక బాలక్లావా టోపీలు, బ్లాంకెట్‌లు, ఉన్ని రంగు బూడిదరంగుగా, ఎయర్ ఫోర్స్ బ్లూ. ఖాకీరంగు లేక సహజమైన రంగులలో ఉండవలెను.
సాధారణ వస్త్రములు:- ప్రతి దిండ్ల ప్లిన్స్ 8' × 1½' తెల్లనివి ప్రతి బెడ్ షీట్లు (సాధారణమైన సింగిల్ సైజు) తెల్లనివి. పాజామా సూట్లు. ఈ దుస్తులు సాధారణముగా ఈ మూడు సైజులలో ఉండవలెను. పెద్దవి 5'-11" ఎత్తుకన్నా పెద్దగా ఉండే మనుష్యులకు సరిపోవునవి) మధ్యరకం (5'-4" మండి 5'11" ఎత్తు మనుష్యులకు సరిపోవునవి.)
ఆహారము:- జున్ను, త్రాగేచాకోలెట్లు, బోర్న్‌విటా, టిన్నులలో కాఫీపొడి, టిన్నులలో పాలపొడి. అల్మాండ్స్, వాల్నట్స్, జీడిమామిడి, బిస్కెట్లు, విప్పరమెంట్లు (లాజెంజర్స్, లెమన్ డ్రాప్స్ వగైరా:)
వినోద వస్తువులు: బ్యాటరీ రేడియో సెట్లు (ట్రాన్సిస్టర్లు) ఇండోర్ ఆటవస్తువులు, స్పోర్టుగియర్, పత్రికలు, పుస్తకాలు.
టాయిలెట్ వస్తువులు:- సబ్బులు, తలనూనెలు, టూత్ పేస్టు, దంతపు బ్రష్‌లు.
చిల్లర సామగ్రి:- బాల్ పాయింట్ పెన్నులు, ఫోన్ పెన్ కలములు శస్త్ర చికిత్సకు అనికివచ్చు ఉన్ని.
బ్యాండేజి సామాను:- ట్రియాంగులర్ బేస్ 4'-7" సైజు 8', పొడవు 5' వెడల్పు 8"½, 8", 4"½.
Ex-63-26.)

దర్శించండి:
అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము
జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు
ఉద్యానవన ప్రదర్శనము
ఉద్యాన వన పోటీలకు ఆఖరు తేది: 15-1-63
ఇతర పోటీలకు: 29-1-1963 సా॥ 4-30
ప్రాస్పెక్టసులు, ఎంట్రీఫారములు: ఎగ్జిబిషన్ కార్యాలయము వ్యవసాయశాఖ స్టాల్ వద్ద లభించును.
జాతీయరక్షణనిధికి రు: 25,000/- లకు సహాయపడండి. (Ex 63-28)

మెటీరియా మెడికా, మాడర్న్ మెడిసిన్‌లలో అప్షనల్ స్టడీస్‌కోర్సు

హైదరాబాదు, జన 12

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదులోని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో మా, నిజామియా తిబ్బీకళాశాలలోనూ 1967-68 సం.లో ప్రవేశపెట్టిన కోర్సు-) చేరిన వారగు బ్యాచిలర్ విద్యార్థులకు మాడర్న్ మెడిసిన, మెటీరియా మెడికా (బి.ఎస్.ఎం.ఎస్. ఆయుర్వేద, యూనానీ, ఆంధ్రప్రదేశ్-)లో అప్షనల్ స్టడీస్ కోర్సును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మంజూరు చేసింది.

1962 సంవత్సరంలో రెండు బ్యాచిలవారు అప్పుడే తమ కోర్సును పూర్తిచేశారు. 1968 జనవరి 12 వ తేది సోమవారంనుండి మూడవ బ్యాచికి యీ కోర్సు ప్రారంభించబడుతుంది.

ఈ కోర్సులో చేరదలచినవారి నిమిత్తం దిగువ సాధారణ సమాచారము ఇవ్వడము జరిగింది.

1962 వ సం.లో బి.ఎస్.ఎం.లో చేరి బి. సి. యు. యం. లో ఉత్తీర్ణులయిన విద్యార్థులూ, 4 బ్యాచిలకు సంబంధించిఉండి, 1960-1961 లలో ఉత్తీర్ణులై కొన్నిసంవత్సరాల కారణాలవల్ల దీనిలో చేరలేకపోయిన విద్యార్థులూ, ప్రస్తుత కోర్సులోచేరే అర్హత కలిగి ఉంటారు. దరఖాస్తు ఫారాలతో సరఫరా చేయబడే ప్రాస్పెక్టస్‌లోని నియమ నిబంధనలకులోబడి విద్యార్థులను యీ కోర్సులో చేర్చుకోవడము జరుగుతుంది. బి.ఎస్.ఎం.లో గానీ, బి.ఎస్.యు యం లో గానీ ఉత్తీర్ణులయి ఉండి, 1962 వ సం.లో తరగతులకు హాజరయిన అభ్యర్థులు సర్టిఫికెట్లు తక్కువ యినవారు, 75 శాతం హాజరీని పూర్తిచేసి 1968 ఫిబ్రవరిలో జరిగే ప్రతిపాదిత పరీక్షకు హాజరు కావడానికి వీలుగా ప్రత్యేక సందర్భముగా యీ కోర్సులో చేరడానికి అనుమతింపబడతారు. అయితే వారు టర్మ్‌షీట్ చెల్లించే పరతులులోబడి యీ అనుమతి లభిస్తుంది.

హైదరాబాదులోని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ నుండి, నిజామియా కళాశాల ప్రిన్సిపాల్ నుండి 1968 జనవరి 11 వ తేదీనుండి దరఖాస్తు ఫారాలను, ప్రాస్పెక్టస్‌లను 0-50 న. పై. చెల్లించి పొందవచ్చు.

1968 జనవరి 17 వ తేదివ గానీ అంతకుముందుగా గానీ ఆయా ప్రిన్సిపాల్‌లకు దరఖాస్తులను పంపాలి.

బంగారం కంట్రోలు మండలి సమావేశం

బొంబాయి, జనవరి 11

బంగారము కంట్రోలుబోర్డు తొలి సమావేశము బొంబాయిలో కొత్త కేంద్ర ఎక్సైజు భవనములో ఈనెల 18, 19 తేదీలలో జరుగుతుంది. యీ మండలి అధ్యక్షులు శ్రీ కె. వి. రోటక్ యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఈ మండలికి అభ్యర్థనలు పంపుకోదలచిన సంఘాలు యీలోగా యీ మండలి సభ్యులూ, కార్యదర్శియైన డాక్టర్ ఎన్. ఎ. శర్మకు పంపుకోవచ్చు అయనచిరునామా "బంగారం కంట్రోలు బోర్డు కార్యాలయం, అమర్ బిల్డింగ్, సర్. పి. ఎమ్. రోడ్ బొంబాయి - 1."

ఆయుర్వేద ఇంజక్షన్లు

ఆధునిక పరికరములతో శాస్త్రీయముగా మా లేబొరేటరీలో తయారైన ఆయుర్వేద ఇంజక్షనుల శ్యాటలాగు వైద్యులకు ఉచితం.

ఇండియన్ మెడిసిన్ హౌస్,

విజయవాడ-3.

10వ సంయుక్త వారం!

మహబూబ్ ప్రొడక్షన్స్ (ప్రయివేట్) లిమిటెడ్ సమర్పించు:

సన్ ఆఫ్ ఇండియా

టెక్నికలర్ ప్రింటు- గేబాకలర్ అండ్ స్టీరియో చిత్రం

ప్యాలెస్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

ఆటలు: 2-15, 7-30, 10-30.

9వ వారం! లిబర్టీ-బాంబేడ్

కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్.

తనతోడ దుల్యుం డై నను, మను జాధిప యధిక బల సమగ్రత్వము గల్గిన నని శత్రుని వధియించిన నరపతి పుణ్యలోకసిద్ధిం బొందున్.

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18 జనవరి 1968

ఆదివారము

సంక్రాంతి శపథం

—(0)—

యావద్దేశమూ చైనా దండయాత్రి ఫలితంగా నవ క్రాంతిపథంలో అడుగిడింది. తెలుగు వారినవ్యజీవన క్రాంతిగా సంక్రాంతిపండుగ నేడూ, రేపూ జరుపుకుంటాం. ఈ సంక్రాంతి పండుగ వేడుకల పండుగగా ఈ సంవత్సరం ఎదురు కావడంలేదు. ఆంధ్రులంతా యీసారి దీక్ష పూనారు. తలకొక రూపాయగా దేశరక్షణ నిధికి మూడున్నర కోట్లు ఇచ్చే దీక్షాధారణ మధ్య వచ్చిన యీ సంక్రాంతి పండుగ మన మీద బహుళ భారాన్ని మోపగలదు.

దేశాన్ని ఎదిరిస్తున్న చైనా ముష్కరుల ఎత్తుల పరమార్థం ఎలా ఉంటుందో ఎవ్వరికీ తెలియదు. కొలంబో రాజ్యాల సూచనలతో శ్రీమతి సిరిమావో న్యూఢిల్లీకి వచ్చి ప్రారంభించిన సంప్రదింపులను నిరంతర ఆశావాదులముగా మనం ఆహ్వానిస్తూ విజయవంతం కావాలనే ఆశిస్తున్నాము. అన్ని జీవన రంగాల్లోనూ జాతీయరక్షణదీక్ష తప్ప మరొకటి ఆలోచించే పరిస్థితిలో భారతదేశం యీ నాడు లేదు. ప్రణాళికా పథకాలు కూడా రక్షణకృషికి అనుగుణంగానే నిర్వహింపబడవలసి ఉంటున్నది. అధికాహారోత్పత్తి లక్ష్యంతో మైనర్ ఇరిగేషన్ పథకాల కేటాయింపు సగానికిపగం పెంచడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్రమంత్రి శ్రీ రాంసుభాగ్ సింగ్ తెలుపడం ముదావహమైన విషయం. తెలుగువారి సంక్రాంతి పండుగ నిజంగా ధాన్య లక్ష్మీవిజయ సంకేతం. ధనధాన్యాలతో కళకళలాడించే యీ పండుగ సందర్భంగానే ఆంధ్రప్రదేశ్ రైతాంగం అధికాహారోత్పత్తి దీక్షను పూనాలి.

వ్యాపార రంగంలో ఇటీవలి బంగారం కంట్రోలు నిబంధనల వల్ల కొంత స్తంభన, తద్వారా వర్తకుల్లో కొంత ఆందోళన ఏర్పడినట్లు వింటున్నాం. దేశములో అందరివలెనే వ్యాపారస్తులు కూడా "సొంత లాభం కొంత మానుక" దేశమాతను తోడ్పడవలసిన అవసరం ఉన్నది. దేశానికే, దేశస్వాతంత్ర్యానికే, తద్వారా మన అస్తిత్వానికే ఎసరువచ్చే తరుణంలో సొంతాన్ని గురించి ఇంకా ఆలోచించుకొనేతత్వం పోకపోవడం దురదృష్టం. బంగారుమార్కెట్ స్తంభించి పోయినంతమాత్రాన దైనందిన జీవితానికి లోటేమీ రాదు. ఆభరణాలతో ఖుషీ చేసుకొనే తరుణమిదేమీకాదని మన ప్రియతమ నాయకుల ఉద్బోధలను అవగాహన చేసుకొన్న వారు ముందంజవేసి త్యాగభావం చూపుతూనే ఉన్నారు. విదేశాలనుండి ఎంతో సహాయం పొంది ఎంతో పటిష్ఠంగా తయారై దేశంమీద ఇంకెవరూ కన్నువేయకుండా జాగ్రత్తపడే కార్యక్రమంలో నిమగ్నులమై ఉన్న మనం యీనాడు ఆందోళనాత్మక దృక్పథంతో వ్యవహరించడం క్షేమకరం కాదు.

జాతికేర్పడిన ప్రమాదమే మన సొంత ప్రమాదంగా, జాతికేర్పడిన కష్టమే మన సొంత కష్టంగా జాతీయత ప్రకోపింపవలసిన సంక్రాంతి పండుగ ఇది. ఈ సంక్రాంతినాడు మూడున్నరకోట్ల ఆంధ్రులూ జాతిరక్షణకు తమ ధర్మాన్ని తాము నిర్వర్తించగల దృఢనిర్ణయం గైకొంటారని ఆశిస్తున్నాం. రిపబ్లిక్ దినోత్సవంవాటికి మూడున్నరకోట్ల దేశరక్షణనిధిని సమకూర్చి సమర్పించడమే కాదు దేశాన్ని ఆహారస్వయంసమృద్ధం కావించి విదేశీమారక ద్రవ్యం మిగుల్చుకోగల స్థాయికి తేవడానికి మనరైతాంగం సంక్రాంతి శపథం పూనాలి.

విజయవాడలో మలేరియా నిరోధక చర్యలు

విస్తృతంగా జరపడానికి రాష్ట్ర ఆరోగ్యశాఖాధికారి చర్యలు

విజయవాడ, జన 12

విజయవాడ పట్టణంలో మలేరియా వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర ఆరోగ్య శాఖాధికారి డా॥ గులాం అహ్మద్ విజయవాడ మునిసిపల్ కమిషనరు మహ్మద్ ఖలీల్ అహ్మద్‌తోను, ఆరోగ్యశాఖ అధికారి డా॥ వి. శామేశ్వరరావుతోనూ ఈనెల 8 న చర్చలు జరిపారు.

వారానికి ఒకసారి ప్రతిబావిలోను, పెట్రోలుతో శుభ్రంచేయాలని, ప్రతి యింటికీ సంవత్సరానికి రెండుసార్లు మందు చల్లించాలని ఈ సమావేశంలో ప్రతిపాదించబడింది. యిందుకు అవసరమైన డి. డి. టి. ని ఉచితముగా రాష్ట్రప్రభుత్వము సరఫరా చేస్తుంది. ఈ పథకాన్ని అమలు జరపటానికి అవసరమైన ఖర్చును మున్సిపాల్టీ భరిస్తుంది.

(స్వ. విలేఖరి)

సుఖరోగాలు, యాస్ వ్యాధుల అదుపు

సలహాసంఘం నియామకం

న్యూఢిల్లీ, జన 12

సుఖరోగాలను, యాస్ అనే చర్మవ్యాధిని అదుపులో తేవడానికి దేశవ్యాప్తముగా భారతప్రభుత్వము తలపెట్టిన కార్యక్రమం విషయములో సలహాయివ్వడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ 12 మంది సభ్యులతో ఒక సలహాసంఘాన్ని నెలకొల్పింది. కేంద్రఆరోగ్యశాఖ డైరెక్టరు జనరలు ఈ సంఘానికిఅధ్యక్షులు. పైవ్యాధుల నిరోధానికి దేశమంతటా అమలు జరిపేందుకు ఏకైక కార్యక్రమం రూపొందించే విషయంలో ఈ సంఘం సలహా యిస్తుంది. కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టరు జనరలు కార్యాలయంలోని సుఖరోగాల సలహాదారు కార్యదర్శిగా వుంటారు. విద్యావేత్తలను, చట్ట నిర్వహణాధికారులను అవసరమైనప్పుడు లో అప్పు చేసుకునే అధికారం ఈ సంఘానికి వున్నది ఈ సలహా సంఘము ప్రారంభంలో రెండేళ్ళపాటు పదవిలో వుంటుంది.

రువాండాలో 14 మందికి మరణ శిక్ష అమలు

రుహెంగెరి, రువాండ జన 12

10 వేల మంది ప్రజల సమక్షంలో 14 మందిని యిక్కడ తుపాకులతో కాల్చి చంపారు.

ఉగాండా సరిహద్దులలో దాడులు జరిగే సమయములో భయానక చర్యలు తీసుకొన్నట్లు తుపాకి కాల్పుల వల్ల మృతిచెందిన యీ 14 మందిమీద పెట్టబడ్డ నేరములకు సంబంధించిన అప్పీళ్ళను విచారించి కోర్టు వీరికి మరణశిక్ష విధించింది.



రక్షణనిధికి 3 లక్షలకు పైగా విరాళం

వరంగల్ జిల్లా పర్యటనలో ప్రకాశికల మంత్రికి సమర్పణ

వరంగల్, జన 12

రాష్ట్ర ప్రణాళికలు పంచాయతీరాజ్ శాఖల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి యీ నెల 8,9 తేదీలందు వరంగల్ జిల్లాలో పర్యటించించారు ఈ సందర్భములో ఆయనకు రక్షణ నిధికి విరాళముగా రూ. 8,87,300 మొత్తం సమర్పించబడినది.

వరంగల్ జిల్లా పౌర రక్షణ కమిటీ ఆధ్వర్యాన యీనెల 8న ములుగులో జరిగిన బహిరంగసభలో, స్థానికపంచాయతీ సమితికి చెందిన సంస్థలు వ్యక్తుల తరఫున రక్షణ నిధికి విరాళముగా యిచ్చిన రూ. 47,567-52 న.పైలు రాష్ట్ర ప్రణాళికలు పంచాయతీరాజ్ శాఖల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డికి సమర్పించబడ్డాయి. రక్షణ నిధికి యీ నెల 8వ తేదీవరకు రూ. 85,662.10 న.పైలు విరాళము వసూలయినది. సభలో 8 బంగారు వుంగరాలు నిధికి విరాళముగా రాష్ట్ర మంత్రి డా॥ఎం. చెన్నారెడ్డికి అందచేయబడ్డాయి.

సభలో ప్రణాళికల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డికి వేయబడ్డ పూలదండలు వేలం వేయగా అవి రు. 1092 లకు అమ్ముడు పోయినవి. ములుగుకు చెందిన శ్రీ శంకరయ్య పట్టణాల్లిపాస్తవ్యుడు శ్రీ మోతీలాల్ వేలములో యీ దండలను విడివిడిగా రూ. 516 లకు కొన్నారు 80 ఏండ్ల గుడ్డివిచ్చగాడు ఒకడు ముష్టి యెత్తుట ద్వారా సంపాదించిన రూ. 1-10 న.పైలు రక్షణ నిధికి విరాళముగా యిచ్చాడు. బండార్ పల్లిలోని బంజారాసాయకులు కూడ తమకష్టార్జితము నుంచి రు.25లు రక్షణ నిధికి విరాళముగా ప్రణాళికల మంత్రికి సమర్పించారు.

సభలో ప్రణాళికల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ప్రసంగించారు. సభా ప్రారంభంతో ములుగు గ్రామ పంచాయతీ తరఫున గ్రామ సర్‌పంచ్ శ్రీ పిచ్చిరెడ్డి రాష్ట్ర ప్రణాళికలు పంచాయతీరాజ్ శాఖల మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు. ఈ సందర్భములో రాష్ట్రమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి పుపన్యసిస్తూ రూ. 5 వేలు ఖర్చు కాగల మంచినీటి సరఫరా పథకములుగు గ్రామానికి మంజూరుచేయబడినదనీ ఈపథకం అమలుపరచేసంవత్సరాంతంలో పూర్తి కాగలదనీ ఆశిస్తున్నామన్నారాయన.

సభకు ముందు ములుగు గ్రామములో రూ.15 వేల అంచనాఖర్చుతో నిర్మించబడ్డ బాలికల మాధ్యమిక పాఠశాల భవనానికి రాష్ట్ర మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవము చేశారు. ఈభవన నిర్మాణానికి అయిన ఖర్చులో రూ. 5వేల మొత్తం ప్రజలు విరాళముగా యిచ్చారు.

రాష్ట్రప్రాంతీయసంఘ అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారి బహిరంగ సభలో మాట్లాడుతూ తెగిపోతులవాగు, దయ్యాలమడుగుపై వంతెనలు నిర్మించే పథకాలు వచ్చేమార్చిలో అమలుకు తీసుకోబడతాయన్నారు. వరంగల్ కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి సభకు అధ్యక్షత వహించారు.

కొండకండ్లలో మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి రక్షణ నిధికి విరాళముగా రూ. 55,804-22 న.పైలు, 14 బంగారు వుంగరాలు అందచేయబడ్డాయి. బ్లాక్ పౌర రక్షణ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎన్. యతిరాజారావుఎం.ఎల్.ఏ. అధ్యక్షతన జరిగిన సభలో డా॥ ఎం. చెన్నారెడ్డిప్రసంగించారు. బ్లాక్ ముఖ్యపౌర శ్రీమతి లక్ష్మీకాంతమ్మ తనకు వున్న బంగారు నగలన్నిటిని రక్షణ నిధికి విరాళముగా ప్రణాళికలమంత్రికి సమర్పించింది. సభలో మంత్రికి వేయబడ్డ పూలదండను వేలము వేయగా శ్రీ రామప్పయ్య రూ. 1560 లకు దానిని కొన్నారు. శ్రీ టి. హయగ్రీవాచారికి వేసిన పుష్పహారాన్ని వేలం వేయగా దానిని రూ. 513 లకు శ్రీ వరదారెడ్డి కొన్నారు.

వరదన్నపేట సమితి ఆధ్వర్యాన రాయపర్తిలో సాయంత్రము జరిగిన సభలో రక్షణ నిధికి విరాళముగా రూ. 33978లు మొత్తం ప్రణాళికల మంత్రికి అందచేయబడినది దీనితో పాటు 8 బంగారు వుంగరాలు, 2 వెండి గడియారాలు నిధికిసమర్పించబడ్డాయి. మధ్యాహ్నం ఘనపూర్‌లో రక్షణ నిధికి విరాళముగా రూ. 55,281-64 న.పైలు నగదు. 19 బంగారు వుంగరాలు, ఒక బంగారుగాజు, 150 చదరపు భూమిఒక లైసెన్సులు 20 పేనాలు, 20 పెన్సిళ్లు, రాష్ట్ర మంత్రి డా. ఎం. చెన్నారెడ్డికిఅందచేయబడ్డాయి. సభకు సుమారు 5 వేల మంది హాజరైనారు. సభలో ప్రణాళికల మంత్రికి ఘనస్వాగతమివ్వబడినది. రు. 116లు విలువ చేయు రూపాయినోట్లదండ ఆయనకు సమర్పించబడినది. శ్రీమతి లక్ష్మమ్మ అనే ఒక పండ్లవ్యాపారి నిధికి విరాళముగా యిచ్చిన 5 వారిండ పండ్లను వేలం వేయగా అవి రూ. 12 లకు, అమ్ముడు పోయాయి. రాష్ట్ర ప్రణాళికల మంత్రికి రక్షణ నిధికి కానుకగా సమర్పించబడ్డ ఆటవస్తువును వేలము వేయగా దాని రూ. 81లు వచ్చాయి ప్రణాళికల మంత్రికి, ప్రాంతీయసంఘ అధ్యక్షునికి వేయబడ్డ పూలదండలు వేలము వేయగా అందులో ఒకటి రూ.1116లకు రూ. 516లకుఅమ్ముడు పోయాయి. వీటిని శ్రీయుతులుచింతల వెంకటయ్య, శ్రీ జి. రామలింగము (పిరోజట) ఖరీదు చేశారు.

మేడికొండ బ్లాకులోని రాంపూరులో జరిగిన సభలో రాష్ట్ర ప్రణాళికల మంత్రికిరక్షణనిధికి విరాళముగా రూ. 21978-93 న పైలు మొత్తము అందచేయబడినది. సభలో ఆయనకు వేసిన పూలదండను వేలము వేయగా అది రు. 316లకు అమ్ముడుపోయింది. హనన్ పర్తి బ్లాకులోని వంగపాడులో జరిగిన బహిరంగ సభలో రక్షణ నిధికి విరాళముగా రూ. 21,200-60 న. పైలు ప్రణాళికలమంత్రికి సమర్పించబడ్డాయి. పైడిపల్లి హరిజనులు నిధికి యిచ్చిన రూ. 100లు విరాళం మల్లంపల్లి విద్యార్థులు వేకరించినది.516లు విరాళం ప్రీమియం తొత్తంలో చేరివున్నవి. రాష్ట్రమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డికి, ప్రాంతీయ సంఘ అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారికి వరంగల్ జిల్లా పరిషత్తు అధ్యక్షునికి సభలో వేయబడ్డ పూలదండలు వేలము వేయగా అవి వరుసగా రూ. 516లు, రూ. 216లు, రూ. 216 లకు అమ్ముడు పోయినవి.

నర్సంపేటలో యీ నెల 8న జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర మంత్రి డా॥ ఎం.చెన్నారెడ్డికి రు.48 178-06 న.పైలు నగదుతోపాటు చాలా బంగారు ఆభరణాలు రక్షణ నిధికి విరాళముగా సమర్పించబడ్డాయి. సభలో రాష్ట్ర మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి శ్రీ టి. హయగ్రీవాచారి, వరంగలు కలెక్టర్‌కు వేయబడ్డ పూలదండలు వేలం వేయగా అవి వరుసగా రు.1116లు, రూ. 516లు, రూ. 316లకు ఖరీదు చేయబడ్డాయి. బహిరంగసభలో రాష్ట్ర ప్రణాళికల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి రక్షణ నిధికి విరివిగా భూరి విరాళాలు యివ్వవలసిందని విజ్ఞప్తిచేశారు. సభలో శ్రీ టి. హయగ్రీవాచారి కూడ ప్రసంగించారు వరంగలు కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి సభకు అధ్యక్షత వహించారు.

పర్కాలలో జరిగినబహిరంగసభలో రూ. 81,282లు మొత్తం రక్షణ నిధికి విరాళముగా ప్రణాళికల మంత్రికి అందచేయబడినది. సమితి అధ్యక్షులు శ్రీ చక్రధరరావు రక్షణ నిధికి విరాళాలిచ్చినదాతల పేర్లజాబితాను సభలో చదివారు. ఎటురంగాపురము కొండతెగల్లక్‌లోని మంగ గ్రామములో జరిగిన సభకు వరంగలు జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర ప్రణాళికలు పంచాయతీరాజ్ శాఖల మంత్రి డా. ఎం, చెన్నారెడ్డికి రూ. 24,680-80 న.పైలు నగదు బంగారు వుంగరాలు మొదలయినవి రక్షణ నిధికి విరాళముగా సమర్పించబడ్డాయి. రాష్ట్రమంత్రి డా॥ ఎమ్. చెన్నారెడ్డికి ప్రాంతీయ సంఘ అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారికి వేయబడ్డపూలదండలు వేలముచేయగా అవి వరుసగా రూ. 550లకు రు. 516 లకు అమ్ముడు పోయాయి.

రక్షణ నిధికి రు. 16 లక్షలకు పైగా విరాళాలు

కాశ్మీర్‌లో పసూలయ్యాయని శ్రీ బక్షీ ప్రకటన

జమ్మూ, జన 12

జమ్మూ కాశ్మీర్‌లో జాతీయ రక్షణ నిధికి యింతవరకు 16 లక్షల 28 వేల రూపాయల నగదు 8 వేల గ్రాములు తూగగల బంగారు బంగారు నగలు విరాళాల రూపములో వసూలయ్యాయని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ నిన్న యిక్కడ జరిగిన సభలో చెప్పారు.

18 మంది టిబెట్ కాందిశీకుల అరెస్టు

డార్జిలింగ్ జన 1

ఇటీవల కొలంబో రోజులకితం 1962 వ సంవత్సరపు విదేశీయుల ఇంటర్నమెంటు ఆర్డరు క్రింద 18 మంది టిబెట్ కాందిశీకులను డార్జిలింగ్ కలింపాంగ్ ప్రాంతాలలో అరెస్టుచేసి వారిని ఇంటర్నుచేసినట్లు నిన్న యిక్కడి అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

బ్రిటిష్ పక్కు ఇనుముల నిపుణుడు

భారతదేశంలో పర్యటన

న్యూఢిల్లీ, జన 12

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ అండ్ నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీ ఆహ్వానంపై లండన్‌లోని ఐరన్ అండ్ స్టీల్ ఇన్‌స్టిట్యూటు సభ్యులు కొంతమంది భారతదేశానికి వస్తారు. జంషెడ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ అండ్ నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీలో ఫిబ్రవరి 4నుంచి 8 వరకూ జరిగే సదస్సులో పాల్గొంటారు. 74గురు ప్రతినిధులు లండన్‌లోని ఐరన్ అండ్ స్టీల్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. ఫేనిస్ నాయకత్వాన వస్తారు. ఈ సంస్థ 1867 లో ఏర్పడినది. ఈ సంస్థ ప్రత్యేక సమావేశాలలో ఒకటి అవుతుంది. భారతదేశంలో జరిగే సమావేశము ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, బెల్జియమ్, నెదర్‌లాండ్స్‌నుంచి కూడా ప్రతినిధులు వస్తారు.

విరివర్యటన జనవరి 20 వ ఢిల్లీలో ప్రారంభమవుతుంది. కొంతమంది ఆగ్రా, విలాయ్, రూర్కెలా, బరంపూర్‌కు వెళ్తారు. రెండవ జట్టు ఆగ్రా, జయపూర్, బాంబే వెళ్తారు. రెండుజట్టూ ఫిబ్రవరి 2వ దుర్గాపూర్ వెళ్తుతారు.

ఈ సంస్థ సభ్యులు విదేశాలలో సమావేశం కావడం ఇదే మొదటిసారి కాదు. అమెరికాలో ఇదివరకు రెండు సమావేశాలు జరిపారు. ప్రత్యేక సమావేశం విదేశాలలో జరపడం మాత్రం ఇదే మొదటిసారి. ప్రధానకార్యాలయం లండన్‌లో 1947 నుంచి ఈ సంస్థ తరపున ఒక మానవస్రవంతి వెలువడుతుంది.

దేశ అవసరాలకై ప్రతి పంటను ప్రోత్సహించండి

శ్రీ జి. కోటయ్య విజ్ఞప్తి

ఏలూరు, జనవరి 12

మన దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితులలో భారత వస్త్ర పరిశ్రమ అవసరాలకై ప్రతి పంటను అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని గూర్చి ఆంధ్ర రాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కోటయ్య యీ విధముగా ప్రకటించుచున్నారు.

"ప్రపంచ దేశాలలో భారతదేశం ప్రతి పంటలో కావలసినంత అభివృద్ధిని పొందలేకపోయింది దీనికి ప్రధాన కారణాలు మేలుజాతి ప్రతిని ఉత్పత్తి చేసే పద్ధతులు దేశములో విరివిగా అమలుపరచలేకపోవుట. తక్కువ విస్తీర్ణములో ఎక్కువ పంటను పండించుటకు అవసరమైన చర్యలు శ్రద్ధగా అమలుపరచకపోవుట, ఈ రెండు కారణాలవల్ల యీనాటికీ మేలుజాతి ప్రతి కొరకు యితర దేశాల మీద ఆధారపడి మన బంగారు నిల్వలను పోగొట్టుకోవలసి వస్తోంది.

కృషియ పంచవర్ష ప్రణాళికాంతమునకు మన దేశములో సాలుకు 70 లక్షల టేళ్ళు ప్రతి పండించాలని టార్గెట్ నిర్ణయించబడింది. ప్రతి పండించే రైతులకు మన ప్రభుత్వము మేలుజాతి ప్రతి పండించే మార్గాలు చెప్పుట, మేలుజాతి విత్తనాలు సరఫరా చేయుట, తక్కువ విస్తీర్ణములో ఎక్కువ పంట పండించే పద్ధతులు నేర్పుట, రైతులకు పట్టిడీలియిచ్చుట యిత్యాది కార్యక్రమములు ఎంతో శ్రద్ధగా మరుకుగా అమలుజరిపితే గాని మూడవ ప్రణాళిక ఆఖరునాటికి మనము సాలుకు 70 లక్షల టేళ్ళు ప్రతి పండించే అవకాశం లభించదు.

1962-63 సంవత్సరములో ప్రతి పంట 54 లక్షల టేళ్ళు మాత్రమే అంచనా వేయబడింది. ఈ అత్యవసర పరిస్థితులలో దేశీయ వస్త్ర పరిశ్రమ అవసరాలకై ప్రతి పంటను అభివృద్ధి చేయుటకు మన ప్రభుత్వము, ప్రతి పండించే ప్రతి రైతు ఎక్కువగా శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేయుచున్నాను.

వెనుకబడినతరగతులకు విద్యారాయితీలు

హైదరాబాదు, జనవరి 12

మద్రాసు విద్యానియమావళిలోని 17 (ఎ) అనుబంధంలో ఉన్న వెనుకబడిన తరగతులజాబితానుండి "కన్నడియన్" కులాన్ని తొలగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది. సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల జాబితాలో "లింగాయత్"- "వీర శివలింగాయత్" అనే రెండు కులాలను చేర్చుకునే విషయాన్ని ప్రభుత్వము పరిశీలించి, వెనుకబడిన తనాన్ని నిర్ణయించడానికి కావలసిన సూత్రాలపై నిర్ణయాలు జరిగేవరకు యీసమస్యను వాయిదా వేయాలని నిర్ణయించింది. మదరాసు నియమావళి క్రింద వెనుకబడినతరగతుల జాబితాలో వీరిని చేర్చుకోవాలనే విషయానికి కూడా యీ నిర్ణయమే వర్తిస్తుంది.

మెదక్ జిల్లా ఎన్. జి. ఓల సంఘ నూతన కార్యవర్గం

మెదక్, జన 12

నంగారెడ్డిలోని ప్రభు మందిర్‌లో మొన్న జరిగిన మెదక్ జిల్లా ఎన్. జి. ఓల సంఘ సర్వసభ్య సమావేశములో సంఘ నూతన అధ్యక్షులుగా శ్రీ ఎం. వి. పురుషోత్తంరావు యేకగ్రీవముగా యెన్నికైనారు. ఈ క్రిందివారు కార్యవర్గానికి యెన్నికైనారు. అధ్యక్షుడు ఉపాధ్యక్షులు శ్రీ మహ్మద్ జాఫర్, కుమారి టి. లీల ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. చంద్రమౌళి. సంయుక్త ఆర్గనైజింగ్ కార్యదర్శులు లోకాధికారి శ్రీయుతులు టి. రామచంద్రరావు, జి. రాములు వి. సత్యనారాయణరావు రాష్ట్ర టీచర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ ఆనందరావు కోట ఎన్. జి. ఓల కేంద్ర సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. టి. కన్నప్ప సమావేశములో ప్రసంగించారు.

రాష్ట్ర ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల మహాసభలు

హైదరాబాదు, జనవరి 12

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 4 వ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘ కార్యవర్గ సభ్యులు యీ నెల 8 న సమావేశమై సంఘ తృతీయ వార్షిక మహాసభలు యీ నెల 26,27 లలో యిక్కడ జరుపనిశ్చయించారు. మహాసభ జరిగే స్థలము, యీ సందర్భంలో యేర్పాటు చేయబడ్డ కార్యక్రమాల వివరాలు తర్వాత ప్రకటించబడతాయి.

సామ్రాజ్య విస్తరణే చైనీయుల లక్ష్యం

ఎగ్జిబిషన్ అవరణలో జరిగిన సభలో కేంద్ర మంత్రి డా. గోపాలరెడ్డి వివరణ

హైదరాబాదు, జనవరి 12

అఖిలభారత పారిశ్రామిక వస్తు ప్రదర్శనం అవరణలో కేంద్ర సమాచార ప్రసారశాఖలకు చెందిన ప్రాంతీయ ఫీల్డు పబ్లిసిటి విభాగము చేయేర్పాటు చేయబడ్డ గోష్ఠికి కేంద్ర సమాచార మంత్రి డా. కె. వి. గోపాలరెడ్డి నిన్న ప్రారంభోపన్యాసం చేస్తూ చైనాదేశచరిత్రనుపరిశీలిస్తేగత 3 వందల యేండ్లలో మన దేశ సామ్రాజ్య విస్తరణయే గోచరిస్తుందన్నారు. ఈ రెండు శతాబ్దాలలోను చైనాపాలు మంచూరియా, మంగోలియా, టిబెట్ మొదలయిన దేశాలను ఆక్రమించుకోవటం జరిగిందని దీనివల్ల ఆదేశాలు తమవ్యక్తిత్వాన్ని కోల్పోవటం జరిగిందన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారాయన.

భారతదేశమునకు 5 టి కి లుగా పేర్కొనబడే హిమాలయ పర్వతాలలోని లడఖ్, నేపాల్ భూటాన్, సిక్కిం నేఫా ప్రాంతాలను అదుపులో వుంచుకోవాలని చైనా వేడు వాంఛిస్తున్నదని కేంద్రమంత్రి డా. కె. వి. గోపాలరెడ్డి పేర్కొన్నారు.

క్షయవ్యాధి నిరోధానికి స్వచ్ఛందకృషి

ప్రయోజనకారి కాగలదని కేంద్ర మంత్రిణి వివరణ

కోయంబత్తూరు, జన 12

క్షయలాంటి మారణ వ్యాధులను అదుపులో తీసుకువచ్చివాటిని నిర్మూలించుటకయి ప్రభుత్వ పథకాలతోజరిగే కృషికన్నా స్వచ్ఛందముగా తీసుకొనే చర్యలవల్ల మేలు ప్రయోజనము ఉండగలదన్న అభిప్రాయాన్ని కేంద

గోలకొండ పత్రిక
వ్యాసానుబంధం
ఆదివారం 13—1—1963 హైదరాబాదు

నవయుగ వైతాళికుడు వివేకానంద స్వామి

1893 సం.| సెప్టెంబరు నెల పదకొండవ తేదీ భారత దేశ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు. ఒక మహావ్యక్తి ఒక బ్రహ్మాండమైన అంతర్జాతీయ వేదికనుండి భారతీయ సంస్కృతి ప్రాశస్త్యమును, హైందవ మత ప్రాశస్త్యమును సర్వమత సామరస్యావశ్యకతను చాటి చెప్పివారికి కనువిప్పు కల్గించిన మహత్తర సన్నివేశమది. అది భారతీయులకు గర్వకారణమైన భారత దేశ చరిత్రలో స్వర్ణాక్షరములలో లిఖింపదగిన ఉజ్వల సంఘటన. దీనికి కారకుడు నవభారత నిర్మాతలలో ప్రముఖస్థానముగల శ్రీ వివేకానందస్వామి. ఆయన నవయుగవైతాళికుడు నవభారత వర్షపు ప్రథమ సంస్కృతికారాయబారి. దేశము క్లిష్ట సమస్యల నెదుర్కొనుచున్న ఈ పరిణామ సమయములో ఆమహనీయుని ఉజ్వల జీవితగాథ భారతీయులకుత్తేజము కల్గింపగలదనుటకు సందేహము లేదు.

వివేకానందస్వామి 1863 సం. జనవరి నెల పన్నెండవ తేదీనికలకత్తాలో ఒక సుప్రసిద్ధ కాయస్థ కుటుంబమునందు జన్మించిరి. ఈయన తండ్రి విశ్వనాథ దత్తు. పేరు ప్రతిష్ఠలు గలన్యాయవాది. ఈయన తల్లిపేరు భువనేశ్వరీదేవి. అచంచల దైవభక్తిగలమహిళ రామాయణ భారత కథలను తన కుమారునకు బోధించినదామె. ఈయన పితామహుడు దుర్గాచరణదత్తు చిన్నవయస్సులోనే సన్యాసాశ్రమము స్వీకరించెను, ఈయన జనించిన గృహము ఉత్తమ సంస్కృతి సాంప్రదాయములకు, ఆధ్యాత్మిక చింతనకు నిలయము.

వివేకానందుని మొదటి పేరునరేంద్రబాబు దత్తు. నరేంద్రునకు చిన్ననాటినుండియు మతము నందాసక్తి తరచుగా ధ్యానములో నిమగ్నుడగు అలవాటు, సాహసము, స్వార్థత్యాగము వుండినవి. పూపువుట్టగానే పరిమళించునుగదా! ఒకనాడు తోటిబాలురతో ఆటలాడుటకు వెళ్ళి అచట ధ్యానములో నిమగ్నుడాయెను. అచ్చటి కొక పెద్ద సర్పముర్రాగా తక్కిన పిల్లలందరు, భయముతో పారిపోయి నరేంద్రుని తలిదండ్రుల కీమాట యెరింగించిరి. తలిదండ్రులు ఆందోళనతో పరుగెత్తుకొని వచ్చి తూచుకరికి ఆ బాలుడు ధ్యానముతో యుండెను. పాము అచ్చటనేయున్నది కారికేమి చేయుటకును తోచలేదు. కొంతసేపటికి ఆ పాము అచటినుండి పోయెను. మాసంభక్షణతనకులాచారమునకు విరుద్ధము కాకపోయినను దానిని విసర్జించెను. ఈ నిష్ఠతోపాటు మరొక విశిష్టలక్షణము కూడ నరేంద్రునకు కలదు. యేవిషయమునైనను సహేతుకముగా నిరూపించిన కాని అతడు దానిని విశ్వసించడు.

విద్యార్థిగా నరేంద్రుడు గొప్ప ప్రతిభను చూపెను. ఆయన విద్య తొలుత కొంతకాలము ఈశ్వర చంద్ర విద్యాసాగరుడు నెలకొల్పిన మెట్రోపోలిటన్ సంస్థలోను, ఆ పిమ్మట రాజధాని కళాశాలలోను, తదుపరి స్కాటిష్ చర్చి కళాశాలలోను సాగినది. సంస్కృతము, చరిత్ర, తర్కశాస్త్రము, తత్వశాస్త్రములు ఈయన అభిమాన విషయములు. చదువు నందేగాక గాన కళలలోను శరీరవ్యాయామములోను నైపుణ్యము సంపాదించెను.

1884 లో అనగా నరేంద్రుడు బి. ఎ పరీక్షకు హాజరైన యేడే తండ్రి విశ్వనాథదత్తు హఠాత్తుగా హృద్రోగం వల్ల మరణించుట, కుటుంబభారము నరేంద్రుని పై పడుట జరిగినవి, దారిద్ర్యమును చవిచూడ వలసివచ్చినది. లోకపు తీరు అవగతమైనది. అయితే ఆయన మతాము రక్తియు అధికముకాదొడగినది. ఒకవాడాయన బ్రహ్మసమాజపు బాయ్యకడుగుతున్న బ్రహ్మర్షి దేవేంద్రనాథటాగూరు వద్దకేగి "స్వామీ! తాము దైవమును చూచితిరా?" యని ప్రశ్నించెనట. ఆయన ఇచ్చిన ప్రత్యుత్తరము నరేంద్రునకు సంతృప్తి కలిగింపలేదు.

నరేంద్రుని జీవిత సంఘటనలో అతి ప్రధానమైనది ఆయన రామకృష్ణ పరమహంసను సందర్శించిన సన్నివేశము. అదియే వారి కాబోయి గురుశిష్య సంబంధమునకు నాందీ ప్రస్తావన, ఒకసారి ఆయన కళాశాల ప్రధానాచార్యుడు వర్డ్స్ వర్తు మహాకవిని గూర్చి తరగతిలో పాఠము చెప్పుచు ప్రస్తావనమున దక్షిణేశ్వరములో గల రామకృష్ణుడను యోగి పుంగవుని గూర్చి తెల్పెను. మరొకసారిమరేంద్రనాథమైత్రేయనుగృహస్థునింట నరేంద్రుడాయనను చూచుట తటస్థించెను,

1881 సంవత్సరము నవంబరు నెలలో ఆయన రామకృష్ణుని సందర్శించుటకు వెళ్ళెను. ఆవెళ్ళినది నిండునమ్మకముతోనూ పూర్తి విశ్వాసముతోనూ కాదు. శంకలతో నిండిన మనస్సుతో సందేహములతో కూడిన హృదయముతో ఆయన తనకాబోవుగురువు నందర్శించెను. నరేంద్రుడు పాడిన తొలి గీతమే రామకృష్ణుని తన్మయునిచేసి ఆయన ధ్యానములో నిమగ్నుడగునట్లు చేసినది. ఈ వ్యక్తి ప్రవర్తన తొలుత నరేంద్రునకు విస్మయమే కల్గించినది. నరేంద్రుడు రామకృష్ణుని "స్వామీ! మీరుదేవుని చూచితిరా?"యని ప్రశ్నింపగా "నేను చూచుటయేగాదు. నీవుదైవ సాక్షాత్కారము పొందుటకు కూడా తోడ్పడగలను" అని ప్రత్యుత్తరమిచ్చెను. శిష్యుని ప్రతిభ గురువునకు, గురువు యొక్క మహిమ శిష్యునకు అవగాహనమైనవి. ప్రాచీన విజ్ఞానము నవీన సంస్కృతిని గెలచినది. అతనికి గురువునందు గురితేర్పడినది. కాలములో అతడు రామకృష్ణునకు మార్కుస్కు లెనిన్‌వలె, సాంఘికి నెహ్రూవలె సొక్రటీసుకు ప్లేటోవలె కావలసియున్నదని విధి నిర్ణయము. ఒకమహోద్యమమునకు ఉత్తేజము రామకృష్ణుడుకాగా ఉజ్వలనిర్వహణకర్త వివేకానందుడు.

రామకృష్ణుని కలుసుకొనుట నరేంద్రుని జీవితములో మహత్తర సంఘటనయైనచో, రామకృష్ణునిశిష్యుడుగా నున్నకాలములో జరిగిన మరియొకసంఘటనఅమూల్యమైనదికనాడుగురువు నీజీవితాశయమేమని శిష్యుని ప్రశ్నింపగా ఎల్లకాలము నిర్వికల్పసమాధిలో నుండి తన్మయత్వ మనుభవించుటయన్న ప్రత్యుత్తరము వచ్చెను" నీవంతటి అల్పుడవు స్వార్థపరుడవు అనినేనను కొనను. వేలాదిమందికి నీడ నిచ్చి సేదదీర్చువటవృక్షమువలె నుండవలెనని రామకృష్ణుడు హెచ్చరించెను, నరసీవయే నారాయణసేవ అని గురుదేవుడు శిష్యునిలో అంకురింపచేసిన భావము అతనిలో క్రొత్తచూపు కల్గించినది. నూతనాశయములుచిగురింప చేసినది. అతనిదృక్పథమునే మార్చివేసినది.

1886 సం. ఆగస్టునెల 11వ తేదీని రామకృష్ణ పరమహంస పుట్టకురుపు వ్యాధిచే కాశీపుర యిహలోకమును వీడెను. అప్పటికి నరేంద్రుని వయస్సు 23 సంవత్సరములు మాత్రమే. తనగురువు నిర్వర్తింపక మిగిలిన పనిని పూర్తి చేయుటకుబద్ధకంకణుడాయెను. రామకృష్ణుని శిష్యులదరకు నాయకుడయ్యెను. బరనాగోర్ వద్ద ఒక అద్దె యింటిలో వారు నివసింపసాగిరి. అదియే నేడు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన రామకృష్ణా మఠమునకు మూలము. ఈ యువక బృందము విహితవాంఛలు ఆశలుత్యజించిరి. నరేంద్రుడు వివేకానందుడాయెను. ఈయువక సన్యాసుల నాదరించువారు లేరు. పట్టెడన్నము పెట్టుదమన్న దిక్కు లేదు. స్నేహితులు పరిచయులు నిర్లక్ష్యతవహించిరి. వారి పదలని ఆత్మవిశ్వాసము. పట్టుదల మాత్రము చెక్కుచెదరలేదు,

వివేకానందుడు పరివ్రాజక జీవితముచేపట్టి దేశమంతట పర్యటించెను. హిమాలయములనుండి కన్యాకుమారి వరకుతిరిగెను. ఈ పర్యటనలో సామాన్య ప్రజలేగాక అనేక మంది జమీందారులు సంస్థానాధీశ్వరులు కూడ ఆయన వ్యక్తిత్వమును చూచి గౌరవించిరి. అట్టి వారిలో మదరాసు రాష్ట్రమందలి రామనాడ్ రాజాగారొకరు. అది ఆయన దరిమిలా నిర్వహించిన కార్యభారమునకు శిక్షణయని చెప్పవచ్చును. అందాయన భారత ప్రజానీకమును సన్నిహితముగా అర్థము చేసుకొనుట కవకాశముకల్గెను. వారి వాస్తవ పరిస్థితి నవగాహనచేసుకొనెను, వారి బాధలు వ్యథలు ఆయనకవగతమైనవి. వారి నుద్ధరించవలెనను ఆకుతింర నిశ్చయము రేకెత్తినది. కాని తాను సంకల్పించినవనికి, సహాయపడగల పరిస్థితిలో నున్న శ్రీమంతులు కూడ సహాయము చేయకుండుట ఆయనకు విచారము ఆశాభంగము కల్గించెను.

శ్రీ ఆర్. యస్. శర్మ

వివేకానందుని జీవితములోని మరొక మహత్తర సంఘటనఅమెరికా ఖండమందలి చికాగో నగరమున జరిగిన సర్వమత సమావేశము పార్లమెంట్ ఆఫ్ రెలిజియన్సు ఈ సమావేశము జరుగనున్నట్లు విని వివేకానందస్వామి మదరాసు రాష్ట్రమందలి కొందరు స్నేహితులు, అభిమానుల సహాయముతో 1893 సం. మే నెలలో అమెరికాకు బయలుదేరెను. ఆయన రెండు ఆశయములతో అచటకు వెళ్ళెను. హిందూమత ప్రతినిధిగా అసూయావేశములో పాల్గొని భారతీయ సంస్కృతి వైభవమును పాశ్చాత్యులకు చాటి చెప్పుట మొదటిఆశయము సంపన్నులగు పాశ్చాత్యుల కూడికొంత ధనసహాయమును పొంది తన దేశీయులకు విలైన సేవచేయుట ఆయన ద్వితీయాశయము.

అమెరికాకు వెళ్ళగానే ఆయనను అనేక చిక్కులు యెదుర్కొనినవి. ఈ నాటి మన దేశ ప్రతినిధులవలె ఆయన స్వాతంత్ర్య భారత దేశపు పౌరుడు కాదు. ఈనాడు మన ప్రతినిధులకుగల సదుపాయములు అవకాశములు ఆయనకు లేవు. ఆయన చేతిలో సొమ్ము లేదు. పిలిచిన పలికెడు స్నేహితులు కాని అభిమానులు కాని తుదకు పరిచయులు కాని లేరు. అన్నిటికన్నను అక్కడకు వెళ్ళగానే తెలిసిన విషయములన్నియు అననుకూలములే. సమావేశము రెండు మాసములు వాయిదా పడినదట. ప్రఖ్యాత సంస్థలప్రతినిధులు మాత్రమే అందుపాల్గొనుటకర్హులట. గౌరవము పైరోకటి పోటువలె ప్రతినిధులను చేరుకొనుటకు గడవుదాటిపోయి చాలా కాలమైనదట. అట్టి పరిస్థితులలో ఎవరి గుండె నిబ్బరమైనను దెబ్బతినకతప్పదు. కాని వివేకానందస్వామి కృతనిశ్చయము మాత్రము సడలలేదు. ఇట్టిస్థితిలోస్వామియొక్క మదరాసు స్నేహితు లొకరు ఆయనను గూర్చి అమెరికాలోని ఒక పరిచయునకు లేఖ వ్రాయుట తటస్థించెను. ఆవ్యక్తిస్వామిని వెదకుకొనుచు వచ్చెను. ఆచటటి ఒక వృద్ధురాలు ఆయన ప్రతిభా విశేషములకు సంతసించి తన గృహమునకావ్రాసి ఆతిథ్యమునగెను. అదృష్టవశాత్తు ఆయనకు హార్వర్డు విశ్వవిద్యాలయంలో గ్రీకుభాషాచార్యుడైన రైట్ అను విద్యావేత్తతో పరిచయమయ్యెను. ఫలితము ముగుడయ్యెను. వివేకానందస్వామికి ఆ సమావేశములో పాల్గొనునవకాశము లేదని విని ఆయన ఆగ్రహముతో స్వామిజీ "తమ నుండి ధ్రువపత్రము కోరుట, సూర్యునిని తాను ప్రవేశించు హక్కును నిరూపింపుమని అడుగుటవంటిది" అనెను. వట్టిమాటలతో తృప్తిపడక వెంటనే ఆయన ఆసభాధ్యక్షునకు లేఖ వ్రాయుచు ఈ మహావ్యక్తి ఆచార్యులందరికి కలసియున్నదానికన్న యెక్కువ పాండిత్యతముగల ప్రతిభాశాలియని వ్రాకొనెను. ఈ లేఖ ఫలితముగా, వివేకానందుడు సభలో పాల్గొని వ్రసంగించుటకు అవకాశము నిచ్చుటకు సభాధ్యక్షుని అంగీకారము లభించినది.

లోగడ చెప్పబడినట్లు ఈ సమావేశము 1893 సం. సెప్టెంబరు నెల పదకొండవ తేదీని చికాగో నగరములోని ఆర్టు పేలస్ అను పేరుగలభవనములో జరిగెను. మహామేధావులైన మతవేత్తలతో సభ కలకల లాడినది. వారి మధ్యలో ఉన్న తాపసముపై ప్రసిద్ధతత్వవేత్తయు, రోమన్ కేథలిక్ సంస్థలన్నిటికి అధి నేతయునైన కార్డినల్ గిబ్బన్సు ఉచితవేషము ధరించి, ఆసీనుడయ్యెను, అందులో మజుందార్ నాగర్కర్, గాంధి, చక్రవర్తియను భారతీయులు బ్రహ్మసమాజము, జైనమతము, దివ్యజ్ఞానసమాజముల ప్రతినిధులు గాపాల్గొనిరి. డాక్టర్ ఆనీబిసెంట్ కూడ ఆ సమావేశములో పాల్గొనినది. యెంతటి ప్రతిభాశాలియైనను వివేకానందుడు ఆసమావేశమును చూడగనే ఒకింత భయకంపితుడయ్యెను. తానాయిదివరకు చెప్పుకోదగ్గ యే మహాసభలోను పాల్గొనియుండలేదు. అచటనున్న వారా విశేష ప్రతిభా పాండిత్యములుగల పెద్దలు, విశేషించి తనవలె గాక తమ ఉపన్యాసములు ముందుగా తయారు చేసికొని వచ్చిరి. ఇట్టి స్థితిలో తన పేరు పిలువనాయని సభాధ్యక్షులు ప్రశ్నింపగా కొంత తడవు ఆగుదని ప్రత్యుత్తరమిచ్చెను. ఆయనకు అసలు మాట్లాడు వుద్దేశమున్నదాయని అధ్యక్షునకు సందేహము కల్గెను, తుదకు ఆయన పేరు పిలవబడెను డాక్టర్ బ్రోస్ ఆయనను సభవారికి పరిచయము చేసెను. వివేకానందస్వామి లేచి సరస్వతీదేవిని స్మరించి సభలో ప్రసంగింపవారంభించెను. అమెరికా ఖండపు సోదరి సోదరులారా అని ఆయనభవారిని సంబోధింపగనే సభాభవనమంతయు సభ్యులు కరతాళధ్వనులతో మారుమ్రోగిపోయెను. సభ్యులాయన ప్రసంగమును అసాధారణ శ్రద్ధాసక్తులతో వినసాగిరి.

ఈ అద్భుత ప్రసంగముతో వివేకానందస్వామి పేరు అమెరికాలో దశదిశల వ్యాపించెను. ఏపత్రిక చూచినను ఆయనను గూర్చి వర్ణనలే కానవచ్చుచుండెను. ఎచ్చట చూచిన ఆయన పటములే గోచరించుచుండెను. హిందూమతము పై ఆయన ప్రసంగము చేసినరోజున దానిని వినుటకు ఆనాటి సభకు యెన్నడు లానంత మంది ప్రేక్షకులు వచ్చిరి. వారిలో చాలామంది మహిళలు, వివేకానందునికి అవకాశము వచ్చువరకు ఓపికతో నిరీక్షించిరి, ఈ రహస్యము కనిపెట్టిన సభా నిర్వాహకులు ప్రేక్షకులను ఆపియుంచుటకు వివేకానందుని ప్రసంగమును కార్యక్రమముయొక్క తుదినివుంచి తక్కినవక్తలకుముందుగా అవకాశమిచ్చుచుండిరి.

వివేకానందస్వామి అమెరికాపర్యటన సర్వమత సమావేశముతో ముగియలేదు. అనేక క్లబ్బులలో, చర్చిలలో సమావేశములలో ప్రసంగించుటకు ఆహ్వానములు వచ్చినవి, ఆయన పొందిన కీర్తి నిచూచిఅసూయపడిన వారు లేకపోలేదు.

వారాయన కెన్నియో కష్టములు కల్గించుటకు ప్రయత్నించిరి. కాని ఆయన కీర్తి వన్నెతగ్గలేదు. ఆపిమ్మట ఆయన యూరపు ఖండములోను బ్రిటనులోను పర్యటించెను. అచట కూడ అంతటి ఘనమైన స్వాగతమాయనకు లభించినది. 1897 లో ఆయన భారత దేశమునకు తిరిగి వచ్చెను. భారతీయులు తమ సంస్కృతి రాయబారికి బ్రహ్మాండమైన స్వాగతమిచ్చిరి. కొలంబో నుండి అల్మోరా వరకు దారి పొడవునా యెల్లెడలా స్వాగతములే; ఎక్కడ చూచినా కోలాహలమే. తన అభిమానుల అభ్యర్థనలను మన్నించి పాశ్చాత్య దేశములలో మరొకతూరి పర్యటించవలసివచ్చెను.

1902వ సం.లో తన ద్వితీయపర్యటననుండి తిరిగిరాగానే తాను నెలకొల్పిన ఉద్యమమును సుస్థిరమొనర్చి వృద్ధిచేయుటకు తీవ్ర కృషి సల్పెను. పొల్గీనది ఒడ్డున బేలూరు వద్ద స్థలమును తీసుకొని, అందు ఈ సంస్థకు కేంద్రము నేర్పాటుచేసెను. పాశ్చాత్య దేశ పర్యటనలలో తనకు అభిమానులొసగిన కానుకలు, బహుమానములు యిందులకు ఉపయోగపడినవి, తన ఉద్యమముద్వారా అనాథులకు సహాయము, విద్యార్థులకు విద్య, ప్రజలకు ఆధ్యాత్మిక చింతన లభింపవలెనని ఆయన ఆశయము.

ఇట్లు వివేకానందస్వామి తన జీవితకాలమంతయు నిర్విరామముగా కృషిచేసి 1902సం. జూలై నెల 4వ తేదిని నిర్యాణము చెందెను. జీవితకాల మంతయు ఆయన విశ్రాంతి యనునది యెరుగడు. చనిపోవునాటికి ఆయనకు నలుబదియేండ్లయిన నిండలేదు. ఇంత స్వల్పకాలములో యిన్ని మహాకార్యములు సాధించిన ఈ మహనీయుని మృతిలో ఒక ఉజ్వల ధ్రువతార రాలిపోయినది. గొప్పకార్యములు సాధించుటయేకాదు ఆసేక భావికార్యములకాయన ఒరవడి పెట్టిపోయెను.

ఇంతవరకు వివేకానందుని జీవిత చరిత్రమును సంగ్రహముగా సమీక్షించితిమి ఆయన ఈ కళాశాస్త్రారంభములోనే మరణించిరి కాని ఆయన యేనాడో చేసిన ప్రసంగములు, యిచ్చిన సందేశములు ఈనాడు కూడ మనకుత్తేజకరములై, సమకాలిక సమస్యల పరిష్కారమునకు దోహదకరములుగా నున్నవి. ఆయన సందేశములు కిట్టి ఉజ్వలత కలుగుటకు పెక్కు హేతువులున్నవి.

అందు మొదటిది మత విషయములలో ఆయనకుగల విశాలదృష్టి. ఆయనకు హైందవ మతము యెడల ఎంత గౌరవము ఉన్నను ఆయన ప్రోత్సహించినది మతసహనము. వివిధ మతస్థులు ఒకరినొకరు గౌరవించుకొనవలెనని ఆయన ఆశయము. తన మత మొక్కటే మిగిలి, తక్కినవి నాశము కావలెనని యేవ్యక్తియైన భావించినయెడల అట్టివానిని చూచి తాను జాలిపడుదునెను. అంతేగాదు మతము పేరిట విత ఆచారములు, మూఢనమ్మకములు వుండుట కాయన వ్యతిరేకి. ఒకవ్యక్తి మూఢ నమ్మకములకు దాసుడగుటకంటె నాస్తికుడుగా నుండుటకే తానిష్టపడుదునెనను, మతము సజీవ సంస్థయై కష్టములలో అటమటించువారికి ఉపశమనము కలిగించవలెనని ఆయన అభిమతము. "ఒకచితకువు కన్నీరు తుడవలేని, ఒక అనాథ శిశువుకు పట్టెడన్నము పెట్టలేని ఎట్టిమతములోనూ నాకు నమ్మకములేదు" అనెను.

ఆయన బోధనలలోని మరొక విశిష్ట లక్షణము ఆయన దేశభక్తి. ఆయన రాజకీయ రంగములో ప్రవేశించకపోయినను. తన మాతృభూమి దుర్గతికి నిరంతరము పరితపించెను. ప్రతి భారతీయుడు తన మాతృభూమి దుర్గతిని, స్వంతదుస్థితిగా భావించి రాబోవు అర్థశతాబ్ది పాటు యితర దేవతలను విస్మరించియైన మాతృభూమినే దైవస్వరూపముగా ఆరాధింపవలెనెను. అప్పుడే ఉద్భవించిన జాతీయ మహాసభను గూర్చి ఒకరు ఇంగ్లండులో ఆయనను ప్రశ్నింపగా ఆ యుద్యమము జయప్రదము కావలెనని తాను హృదయపూర్వకముగా కోరుచుంటి ననియు, భారత దేశమందలి విభిన్నవర్గముల నుండి ఒకేజాతి రూపొందుచున్నదనియు పలికి జాతీయైక్యత యెడల తన ఆసక్తిని ప్రకటించెను. మన దేశము యెడల ఆయన కెంతటి అభిమానము, భక్తియున్నను, మనదేశములో గల లోటుపాట్లను ఆయన నిస్సందేహముగా నిరసించెను.

ఉజ్వల దేశభక్తితో పాటు, విశాలమైన అంతర్జాతీయ దృక్పథముండుట వివేకానందస్వామి లోని మరియొక ప్రత్యేకత. నవయుగములో మన సమస్యలను జాతీయ పరిధిలో పరిష్కరించుట సాధ్యము కాదనియు, వాటిని అంతర్జాతీయ స్థాయిలోనే పరిష్కరించుకొనవలెనని యుండుననియు ఆయన నమ్మకము. ఇతరజాతులమండి వేరుపడి సంకుచిత పరిధిలో జీవించుటయే మనజాతిపతనమునకు కారణమైనదని ఆయన హెచ్చరించిరి. ధనవంతములైన పాశ్చాత్య దేశములు పేదరికములోనున్న భారత ప్రజల అభివృద్ధి సహాయపడవలెనని ఆయన ఆశయము. ఆ కార్యక్రమము పెక్కురూపములలో నేడు అమలు జరుగుటను మనము చూచుచునే యున్నాము.

తోనే అంతమైపోవాలి"

ఆ కృషీకారంలో అంతరాంగికి ఆవేశ ప్రశ్నయోధిలాషఉంది.

"మరి నీపెళ్ళి-"

"నేనుఅసలు పెళ్ళిచెసుకోదలచుకోలేదు.... వాణీవితం ఇలా అంతమైపోవలసిందే.... ఇంకనన్ను ప్రశ్నించకు అమ్మమ్మ" అంటూ గాఢంగా విట్టూర్చాడు. ఆనిట్టూర్పులో ఏదో వైరాగ్యం, ఆశాంతి గోచరించాయి.

"బాబు....మరి...." ఆమె నుమాట్లాడనీయకుండా

"అమ్మమ్మ సరోజను, చలపతిలో పెళ్ళి చేస్తే ఈ దుస్థితి"- తరువాత ఏమీమాట్లాడలేక పోయింది రెండుక్షణాలు నిశబ్దం తాండవించింది

"బామ్మ"రాధమ్మ అత్త య్య వచ్చింది-" అంటూ శంకరాన్ని చూసి ఆగిపోయింది సరోజ తడబడుడూ-

"వచ్చినా సమయానికి వచ్చింది-" ఆశ్చర్యం ప్రతిధ్వనించి ఆమెగొంతులో "విధివిచిత్ర మమ్మమ్మ" అన్నాడు శూన్యంలోకిచూస్తూ శంకరం.

"అమ్మాసరోజ....నీకు చలపతిఅంటే ఇష్టమేనా?" అంటూ సరోజకేసి చూసింది అన్నపూర్ణమ్మ. ఆమాటలు, ఆచూపులు శరాఘాతాలులా తగిలాయి సరోజకు. ఒక్కక్షణంమాట్లాడ లేకపోయింది.

"ఏమిటి?బామ్మ! ఈవేళ క్రొత్తగా మాట్లాడుకున్నావు?"

"లేదమ్మ చెప్పమ్మ.... చలపతిని పెళ్ళిచేసుకుంటావా?"

"ఛా బామ్మ ఎప్పుడు ఇలాగే అంటావు-"

"కాదమ్మా.... ఇది పరిహాసాలు కాదు-నీమనస్సులో మాట చెప్పు"

"ఎందుకు బామ్మనాకు పరీక్ష పెట్టావు-"

"చలపతి డాక్టర్-అందగాడు.... ధనవంతుడు....అంతకన్న మంచి సంబంధం మనకు లభ్యమవడం కష్టం అమ్మమ్మ" అన్నాడు శంకరం"

"నీకు ఏదిమంచిదని తోస్తే అదే చెయ్యి బామ్మ" అంటూ వెళ్ళిపోయింది సరోజ కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ.

అన్నపూర్ణమ్మ కళ్ళు నీళ్ళతో నిండాయి. శంకరం చాటుగా కన్నీరు తుడుచుకున్నాడు.

సరోజకు చలపతికి వివాహం అయింది.

అన్నపూర్ణమ్మ మాగాణి పొలం అంతా అమ్మి ఘనముగా పెళ్ళిచేసింది.

చలపతి అప్యాయంగా వరవరించాడు. శంకరం. కాని మెరటు సమాధానం లభించింది, దానిలో నీరైపోయాడు శంకరం.

సరోజ వివాహ అనంతరంమంగమ్మ నోరు పెరిగిపోయింది.

అల్లుడు డాక్టరు ప్రాక్టీసు పెట్టడానికి పదివేలు కావాలంది;

శంకరం అడ్డుచెప్పలేదు.

అప్పు అంతా తరిగిపోయింది. మెట్టపొలం. పాతబంగళా మిగిలింది.

సరోజ కాపురానికి వెళ్ళింది.

మనస్పూర్తిగా దీవించాడుశంకరం.

సరోజతో మంగమ్మకూడా నిష్క్రమించింది.

ఇల్లు కాంతి విహీనమై పోయింది. సద్దులేక నిశబ్దమయమై పోయింది.

అన్నపూర్ణమ్మ ఆరోగ్యం క్షీణించింది.

శంకరంమనస్సు పరివరి విధాల పరుగెట్టింది. కాని అన్నపూర్ణమ్మ మనశ్శాంతి కోసం ఇంటదగ్గిరే అవిడకు సహాయంచేస్తూ ఉండేవాడు.

భారంగా దొర్లుకున్నాయి రోజులు ఉన్న కొద్దిపాటి మెట్టపొలాలు కౌలుకిచ్చాడు శంకరం. క్రొత్త జీవితం ప్రారంభించాడు.

అన్నపూర్ణమ్మ హృదయవ్యాధి పూరితురాలై పోయింది. మానసిక, శారీరక శాంతికి దూరమై అశాంతితో మంచం పట్టింది.

అగమ్య గోచరమైన శంకరం భవిష్యత్ గురించి ఆలోచించేది. శంకరం ఆమకు ఉపచర్యలుచేస్తూ ఉండేవారు.

"అమ్మమ్మానీకు సరిఅయినవైద్యం కూడా చేయించలేని అశాయ్యుడనై పోయాను....అదృష్ట హీనుడనై పోయాను...."

"బాధపడకు బాబు నాకోసం కలవరపడకు.... పండుటాకు రాలిపోతప్పదు.... పోయే వాళ్ళమ... ఈ ముదులు, ఆపలేవుబాబు.... నాకోసం బాధపడకు బాబు-" ఆమెలో మాతృప్రేమ పరవళ్ళు త్రొక్కింది.

"నేను నీకోసం బాధ పడడానికి కూడా అర్హనుకానా? అమ్మమ్మబాకోసంనీవు ఎంతతాపత్రయ పడ్డావు.... కన్నకల్లికంటే మిన్నగా పెంచావు....?

"అది నాకర్తవ్యం బాబు....నావిధి నేను నెరవేర్చాను-"

"అవును.... అమ్మమ్మ.... నీకర్తవ్యం నువ్వు నెరవేర్చావు.... కానీనేను అవిటి ని....ఏ మీ చేయలేనమ్మా...." అంటూ ఆమె పాదాలపై వ్రాలాడు శంకరం. కన్నీరుతో అన్నపూర్ణమ్మ పాదాలకు అభిషేకం చేశాడు."బాబు....అలా బాధపడకు-" అంటూ ఆతని తలప్రేమతో నిమురుతూ-"బాబు.... మానవుడు విధికి బానిస....జీవితం మధురుఖాల సమన్వయం. ఒడిదొడుకులుంటాయి.... బాబు....కాని తట్టుకోవాలి.... ధైర్యంతో నిలబడాలి.... నా చిన్నతనంలోనే మీ తాతయ్య చనిపోయాడు....మీఅమ్మని, మామయ్యను

(4వ పేజీ చూడుడు)

కథానిక

గమ్యస్థానం

శ్రీ మారెళ్ళ హనుమంతరావు

(గత సంచిక తరువాయి)

పుల్లను విసిరేశాడు....ఒక్కొక్కసారి జీవితంలో జరిగే వర్తి ఒక చిన్న సంఘటనఎంతో మార్పును తెస్తుంది. జీవితాన్ని తల్లక్రిందలు చేస్తుంది.

ఆ అగ్గిపుల్ల వెళ్ళి 'బాణసంచ' ఉన్న పట్టామీద పడింది. అంతే..... ఒక్క క్షణంలో పెద్ద మంటలు .. చప్పుళ్ళు.... దగ్గరలో ఉన్న సరోజ కెవ్వుమని కేక వేసింది, శంకరం ఆమెను రక్షించబోయాడు. ఢాం.... ఢాం...ఢాం.... గట్టిగా పేలాయి ఆటంబాంబులు....

"అమ్మ" అంటూ గట్టిగా ఆర్తనాదం చేశాడు. అప్పటికి సరోజ దూరంగా ఒగురుస్తూ నిల్చుంది. మంగమ్మ అన్నపూర్ణమ్మ పొలేరు వెంకడు పని వాళ్ళు వచ్చారు, వెంకడు శంకరాన్ని మంటలనుండి బయటకు లాగి పొర్లించాడు. లోకల్ డాక్టర్ చూసి వెంటనే పట్నంతీసుకుపొమ్మని సలహా ఇచ్చారు.

తరువాత టాక్సీలో శంకరాన్ని తీసుకొని ముగ్గురు మగువలు పట్నం బయలు దేరారు....

జనరల్ హాస్పటల్‌లో మూడవ అంతస్తులో పదవనెంబరు రూమ్ దగ్గిర బెంచిమీద కూర్చున్నారు అన్నపూర్ణమ్మ, మంగమ్మ, సరోజ. మాటలు లేవు. గాఢనిట్టూర్పులు మధ్య మధ్య వినబడుతున్నాయి. నగరమంతా దీపాలతో వెలిగిపోతున్నది. చప్పుడులతో దద్దరిల్లిపోతున్నది.

కొంచెము సేపటికి గదితలుపులు తెరచుకున్నాయి. డాక్టర్ బయటకు వచ్చాడు. అన్నపూర్ణమ్మ ఆయన దగ్గిరకు పోయింది.

"ప్రమాదం కొంచెంలో తప్పిపోయింది. మీరుసమయానికి ఇక్కడకు తీసికొని వచ్చారు. ఆయనయేనాడోకలలుగనెను.

సామాన్య ప్రజల దుస్థితికి ఆయన పడిన ఆవేదన ఆయన అభ్యుదయ దృష్టికి ప్రజల నిదర్శనము, ఒకనాడు పాశ్చాత్య దేశములలో పర్యటించునప్పుడు ఒకగృహస్థు యింట మెత్తని పాన్పుపై పరుండవలసివచ్చెను. ఆ ఖరీదైన పరుపుచూడగానే తనప్రజల కష్టములాయనకు జ్ఞాపకము వచ్చి విలపించుచు, క్రింద పక్కవేసుకొని పరుండిరి. దరిద్రనారాయణ అనువదమును వ్యాప్తిలోనికి తెచ్చినదీయనయే, "మన జాతిలోని గొప్ప లోపము సామాన్య ప్రజలను గూర్చి అశ్రద్ధ చూపుట. అదియే మనజాతి పతనమునకు కారణము"అని హెచ్చరించిన మహనీయుడు వివేకానందస్వామి. "నా జాతిలో ఒకకుసకము ఆకలితోఅల్లాడుచున్నను నేను స్వర్గమునకు వెళ్ళుట కిష్టపడను"అని చాటి చెప్పిన దీనజన బాంధవుడాయన.

అనేకమందిప్రాచ్యపాశ్చాత్యమేధావులాయనకు అర్పించిన జోహారులే ఆయన యుత్కృష్ట ఘనతకు ప్రజల నిదర్శనములు, ప్రఖ్యాత తత్వవేత్తయగు మాక్సు ముల్లరుకు ఈయన యెడల అపార భక్తి గౌరవములు గలవు, ప్రఖ్యాత ఫ్రెంచి రచయిత రోమేరోలా ఈయనను ప్రశంసించుచు ఒకయుద్గ్రంథము వ్రాసెను, ఆయన మహాయోధునివంటి యోగి యని డాక్టర్ ఆనీబిసెంట్ జోహార్లర్పించెను, మానవులలో సింహమువంటి వ్యక్తి యెవరైన యున్నచో అట్టి వ్యక్తి వివేకానందుడే ననియు ఆయన యింకను మనలను ప్రభావితులనుచేయుచున్నారనియు అరవిందయోగి ప్రశంసించిరి. ఈయనను గూర్చి తన "భారత దేశ చరితాసమీక్ష"అను గ్రంథములో ప్రస్తావించుచు సర్దార్ పణ్ణికర్ ఈయన కృషి మూలమున భారతీయులు హిందూ మతమును గూర్చి న్యూనత పడవలసినదేమియు లేదని తొలిసారిగ గ్రహించిరని వ్రాసిరి.

వ్యక్తిగా గూడ వివేకానందుడు మిగుల ఆదర్శప్రాయుడు. ఆయన కార్యదీక్ష యువకులకు చక్కని ఒరవడి. పార్లమెంటు ఆఫ్ రెలిజియన్స్ అను సభలో అంతటి విజయము సాధించుటకుకి ఆయన వయస్సు సుమారు ముప్పది సంవత్సరములుమాత్రమే. ఆయన సర్వతోముఖ ప్రతిభయు మిగుల ఆశ్చర్యకరమైనది. ఆయన గొప్ప విద్వాంసుడు సంస్కృత, వంగ, ఆంగ్ల భాషలలో కవి. గొప్ప గాయకుడు మహావక్త. ఆయన ఆశ్మ విశ్వాసము పట

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

18-1-1968 ఆదివారమునుంచి 19-1-1968 శనివారము వరకు

గ్రహగతి: కర్కాటకములో కుజ,రాహువులు- వృశ్చికములో శుక్రుడు- ధనుస్సులో 14 వరకు రవి- మకరములో శని,బుధ, కేతువులు 14 నుంచి రవి- కుంభములో గురుడు-సింహ, కన్యా. తులలలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము ఈ వారము నష్టముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. శత్రువులు నశించి పోతారు. కాని కలహము, శత్రుభీతి, వైరము, భీతి, సంప్రాప్తమవుతవి. 14 వరకు దరిద్రదశ 14 నుంచి జయము. 18. 14 లు తప్ప తక్కిన అన్నిరోజులూ మంచివే. అశ్విని-ఆశ్లేష రాజ సన్మానము 14 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ. 19 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము. భరణి-వ్యాపారాది ఉద్యోగ మూలక ధనలాభము. 15 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము. 19 బంధుదర్శనము ధనలాభము. కృత్తిక-స్వాధికారాభివృద్ధి. 15 బంధుదర్శనము కృషి విషయమై ఆలోచన.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు. ఈ వారము అనారోగ్యముతో ప్రారంభించి ధన ప్రాప్తితో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కార్యవిఘ్నములు, కుటుంబ అరిష్టము, ధననష్టము, కలహము, క్లేశము సంప్రాప్తమవుతవి. 14 వరకు అనారోగ్యము 14నుంచి దరిద్ర దశ. 18 19 తేదీలు మంచివి. రోహిణి-స్వప్రజ్ఞా కార్యాలోచనము. 16 ఇష్టమిత్ర గోష్ఠి కలసివచ్చిన పని చెడుట. మృగశిర-ఆశ్లేష శత్రుత్వము. 16 బంధు దర్శనము, పుణ్యకర్మాచరణ.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు. ఈవారము లాభముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సంతాన శ్రేయస్సు ఒనగూడుతుంది. కాని అనారోగ్యము. విడువని వ్యయము. కలహము, హాని, క్లేశము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 13 14 తేదీలు మంచివి. ఆర్ద్ర- ఆత్మబంధు వైషమ్యము. 19 ఇష్టమిత్రగోష్ఠి శరీర పీడ. పునర్వసు- ప్రాణమిత్ర వైషమ్యము. 17 ఇష్టమిత్రగోష్ఠి అరణ్య వస్తుప్రాప్తి, 17 బంధు దర్శనము వీటికి సంబంధించిన వస్తు లాభము 18 ఇష్టమిత్రగోష్ఠి ప్రియ వస్త్ర ధారణ.

కర్కాటకము:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము వ్యయముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కాని దండుగలు, భేదము. హాని, వ్యసనము, ఇనుమడించిన భీతి సంప్రాప్తమవుతవి. 14 వరకు శత్రు నాశము. 14 నుంచి అనారోగ్యము. 15, 16, 17 తేదీలు మంచివి. పుష్య మి-ధన విషయమై ప్రయత్నము. 13 బంధు దర్శనము ధననిక్కచ్చి. 18 బంధుదర్శనము జ్యోతిష విద్యా ప్రసంగము. ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. ఆశ్లేష-రాజకీయ వ్యవహార జయము. 14 ఇష్టమిత్రగోష్ఠి కార్యాలంకము 18 బంధుదర్శనము నాటకములు సినిమాలు చూచుట. 19 ఇష్టమిత్రగోష్ఠి శిలీంధ్రసము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము. ఈవారము సుఖముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. సంతోషప్రదమైన కాలము. సంతాన వాంఛాప్రాప్తమవుతవి. 14 వరకు చిత్త చాంచల్యము. 14నుంచి శత్రునాశము. 18,19 తేదీలు మంచివి. మఘ-రాజకీయ వ్యవహార జయము. 14 బంధు దర్శనము సుఖభోజనము. 19 బంధు దర్శనము ధన లాభము. ఇష్టమిత్రగోష్ఠి వినోదక్రీడాసక్తి. పుబ్బ-యత్నకృత కార్యసాధనము. 15 ఇష్టమిత్రగోష్ఠి శుభప్రదమైనవస్త్రధారణ 19బంధు దర్శనము ధనలాభము, ఉత్తర-సంగీత సాహిత్య సరస సల్లాపములయందు ఆసక్తి. 15 బంధుదర్శనము అమితాహార భక్షణము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు. హస్త, చిత్త 1, 2 పాదములు. ఈవారము వ్యయముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది, జయప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని క్లేశము, దుఃఖము, దరిద్రదశ, పీడ సంప్రాప్తమవుతవి. 14 వరకు లాభము 14 నుంచి చిత్తచాంచల్యము. హస్త-ప్రయత్నముతో కార్యసాధనము. 16 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము. చిత్త-ఆకస్మికధన వ్యయము. 16 బంధు దర్శనము భోజనమువల్ల నీరసము.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు. ఈవారము ప్రమోదముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. అదృష్టము కలసి వస్తుంది. శుభ ప్రాప్తి యుండగలదు. కాని అనారోగ్యము, హాని, విరోధము, ధననాశము సంప్రాప్తమవుతవి. 4 వరకు ఇనుమడించిన సంపద 14 నుంచి లాఘవము. స్వాతి-ఛిద్రన లాభము. 17 ఇష్టమిత్రగోష్ఠి ఇతరుల పల్లకీమోత, విశాఖ-యత్నీకృత కార్యాలస్యము. 18 ఇష్టమిత్రగోష్ఠి వింత వార్తలను వినుట, 17 బంధుదర్శనము మృదుమధుర పదార్థ భక్షణము 15 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ. ఈ వారము లాభముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంపద ఎడతెగకుండా ఉంటుంది. కానిముప్పిరిగొన్న వ్యయము, సంతాపము సంప్రాప్తమవుతవి. 14 వరకు భీతి 14 నుంచి ఇనుమడించిన సంపద. 13, 14 తేదీలు మంచివి, అనూరాధ-రాజకీయ వ్యవహారాటంకము. 13 బంధు దర్శనము ధన వ్యవహారములో ఆలోచన. 18 ఇంధు దర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట, ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసల్లాపము. జ్యేష్ఠ-మిత్రజన వశ కార్యానుకూల్యము, 14 ఇష్టమిత్రగోష్ఠి తొందరపనులు. 18 బంధు దర్శనము వర్తకజన స్నేహము. 19 ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పాదము. ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. ఐశ్వర్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని అపరాధము, అపద, హాని, భీతి సంప్రాప్తమవుతవి. 14 వరకు స్థానచలనము 14నుంచి ఇనుమడించిన భీతి, 15, 16,17 తేదీలు మంచివి. మూల-యత్న కార్యదీక్ష. 14 బంధుదర్శనము రాజజనసల్లాపము. 19 బంధుదర్శనము మానసోల్లాసము. ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సౌఖ్యము. పూర్వాషాఢ-మిత్రజన సహాయము.15 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 19 బంధుదర్శనము నవీన కార్యప్రయత్నము. ఉత్తరాషాఢ-నూతన కార్యనిర్మాణము. 15 బంధు దర్శనము అన్యకులజులతో పరిచయము.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4, పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు. ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. లాభము ఎడతెగకుండా ఉంటుంది. కాని కలహము, ఆపద ఇనుమడించిన భీతి, నిర్బంధ రిస్థితి సంప్రాప్తమవుతవి. 14 వరకు వ్యయము 14 నుంచి చలనము. 18, 19 తేదీలు మంచివి. శ్రవణం-మిత్రజన సల్లాపము. 16 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము. ధనిష్ఠ-వంచకులైన మిత్రులవల్ల మోసము. 16 బంధుదర్శనము చంచల మనస్సు.

కుంభం:

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం పూర్వాభాద్ర 1,2,3 పాదములు. ఈవారము లాభముతో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము, సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని తిప్పట, క్లేశము, అనారోగ్యము, శోకము, అవమానము సంప్రాప్తమవుతవి. 14 వరకు ఆరోగ్యము 14నుంచి వ్యయము. 13, 14 తేదీలు మంచివి. శతభిషం-విచిత్ర వస్తులాభము, 17 ఇష్టమిత్రగోష్ఠి మంద వ్యవహారములు. పూర్వాభాద్ర-రాజకీయ వ్యవహార భీతి, 13 ఇష్టమిత్రగోష్ఠి ధన కార్య ప్రయత్నము. 17 బంధు దర్శనము సత్కథాశ్రవణము 19 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము.

మీనం:

పూర్వాభాద్ర 4వ పాదము ఉత్తరాభాద్ర, రేవతి, ఈవారము ధన ప్రాప్తితో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. లాభము ఎడతెగకుండా ఉంటుంది. స్త్రీలాభము ఒనగూడుతుంది. కాని దుఃఖము,హాని, వైకల్యము సంప్రాప్తమవుతవి. 14 వరకు జయము 14నుంచి ఆరోగ్యము. 18,19 తేదీలు తప్ప తక్కిన అన్నిరోజులూ మంచివే. ఉత్తరాభాద్ర-క్రయవిక్రయ మూలక ధన లాభము. 13 బంధు దర్శనము, ధన విషయమై ప్రయత్నము. 18 బంధు దర్శనము వర్తకజన స్నేహము. ఇష్టమిత్రగోష్ఠి నిర్మల మనస్సు. రేవతి-నూతన వ్యాపార ప్రయత్నము. 14 ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యావరణము. 18 బంధు దర్శనము శుభవార్తలు వినుట. 19 ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్ర ధారణ.

కథానిక:

"వేయిపడవలు"

కె. యస్. కె. వెంకటేశ్వర్లు

వేదమూర్తులయిన బ్రహ్మశ్రీనాన్నగారికి.

మీకుమార్తె అన్నపూర్ణ అనేక నమస్కారములు చేసి వ్రాయునది. "ఇచ్చట అంతా క్షేమం"అనే వ్రాద్దామనివుంది. కాని హరి పరిస్థితి చూస్తే చాలా ఆందోళనగావుంది. "వారు" ఇంటిపట్టున అసలు వుండటంలేదు. ఎక్కడో తిరుగుతుంటారు. కోర్టుకు వెళ్ళటంకూడా మానేశారు. పార్టీలు ఈసంగతి తెలుసుకొని వేళ పీడర్లను వెతుక్కుంటూ పోతున్నారు. ఇంతో సంగతి. మీఅల్లుడుగారు విపరీతంగా "బ్రాగుడు"కు అలవాటు పడ్డారు.

చేతిలో చిల్లిగవ్వలేదు. వున్నదంతా పేకాటలో తగలేశారు. ఈసంసారం ఏనాటికి చక్కబడ్తుందో నాకేమీ బాధపడటంలేదు. ఇటుచూస్తే "సూర్యం" కూడా తండ్రిలాగే చెడదారులే త్రొక్కేటట్లున్నాడు. వెధవకు పదేళ్ళు లేవు. మొన్నవాడు ఇంట్లోంచి స్టీలు గిన్నె ఎత్తుకుపోయి ఎక్కడో అమ్ముకుని, ఖర్చుపెట్టుకొని మర్నాడు కొంపకుచేరాడు, నాకువంట్లోబాగుండటంలేదు. పురిటికి అక్కడకే రావాలని వుంది. తొందరలో నీవిక్కడకు వస్తే బాగుంటుంది. చిత్తగింపవలెను.

ఇట్లు
మీకుమార్తె,
అన్నపూర్ణ

ఉత్తరాన్ని సాంతం చదివిన జానకిరామయ్యగారు బాధగావేడినిట్టూర్పు విడిచారు. అల్లుడు స్ట్రీడరు. గొప్పవాడని ఆశతో అన్నపూర్ణనిచ్చి వివాహం చేశారు. కాని ఇట్లా బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తాడని, దాని జీవితాన్ని ఎండిన మోడులా చేస్తాడని, జానకిరామయ్యగారు కలలోకైనా వూహించలేదు. వెంటనేలేచి పెట్టె సర్దుకుని బయల్దేరారు జానకిరామయ్యగారు.

స్ట్రీడరు పద్మనాభరావు మనలోకంలో వున్నట్లు కనపడలేదు. బాగా త్రాగి వచ్చాడు.

"ఏమండీ మీరే యిలాచేస్తే ఎలా గండి?" అంది అన్నపూర్ణ.

"నేను చేసేదేమిటి? అయినా చెయ్యటానికి మన చేతుల్లో ఏముంది?" ఏదో వేదాంతం చెప్తున్నాడు పద్మనాభరావు.

ఇంతలో కలుపు చప్పుడయింది అన్నపూర్ణ వెళ్ళి తలుపుతీసింది. తండ్రి జానకి రామయ్యను చూసి ఆనందపడ్డది. అల్లునిస్థితి చూసి చాలా కలతచెందాడు జానకి రామయ్య.

"ఓ...మామగారా! ఎందుకొచ్చారు?"

జానకి రామయ్య జవాబు చెప్పలేదు. మైకంలోఅలామాట్లాడుతున్నారని అన్నపూర్ణ సంజ్ఞ చేసింది. పద్మనాభరావు మత్తుగా ప్రక్కమీద వాలి నిద్రాదేవి ఒడిలోనికి చేరాడు.

"ఏమన్మా అన్నపూర్ణా.... మీ ఆయనకు ఈత్రాగుడు ఎన్నాళ్ళనుండి?"

"ఈమధ్యనే అలవాటు చేసుకున్నారు నాన్నా"

"నీకునేను చాలా అన్యాయం చేశాను తల్లీ"

"అదేంమాట నాన్నా....ఎవరి ఖర్మ వాళ్ళది"

"పద్మనాభం యిలా తాడు బొంగరం లేని వాడవుతాడను కోలేదు."

"పోన్లే నాన్నా.... అవన్నీ ఇప్పుడెందుకు?.... నిన్ను ముఖ్యంగా యిప్పుడెందుకు రమ్మన్నానంటే.... నాకా పురుడొచ్చే రోజులు....ఇక్కడ పెద్ద దిక్కు ఏవరూలేరు. అక్కడికే వస్తాను.... పనివాళ్ళయినా వున్నారు కదా అక్కడ."

"అలాగే నమ్మా....దానికేం.... మీఅమ్మే బ్రతికుంటే నీస్థితి చూచి బావురుమనేది. సరే.... మరిఎప్పుడు బయల్దేరుదాం?"

"ఎల్లుండి పంచమినాడు బయల్దేరుదాం?"

ఇంతలో బయటనుండి పద్మనాభరావుగారూ అంటూ పిలుపు విని పించింది. తలుపుతీసిన పిదప ఆ దృశ్యాన్ని చూచి అన్నపూర్ణహడలిపోయింది. ఇద్దరు పోలీసుల మధ్య తనభర్తకు "సూర్యం"

"చూడండి....ఈకుర్రవాడు సెంటర్లో ఒక పెద్దమనిషి పర్సు కాజేశాడు. అప్పటికప్పుడే దొరికాడను కోండి....ఆపెద్ద మనిషి అనుమతించటం వలన, దయతలచి వదలిపెడ్తున్నాం....ఇకనైనా మంచిబుద్ధులు నేర్పండి." ఉపన్యాసంచేసి వెళ్ళిపోయారు పోలీసులు.

ఆ వేళకి ఇంకాసమీ మాట్లాడుకోలేదు వాళ్ళు.

తెల్లవారింది. సూర్యం మళ్ళా ఎక్కడికో వెళ్ళిపోయాడు. జానకిరామయ్యగారి జేబులో పర్సులేదు.

"ఇంకేంవాడిపనే" అంది అన్నపూర్ణ.

"ఖర్మ తండ్రిత్రాగుబోతు,కొడుకు దొంగ...." అంటూ ఏదో గొణుక్కున్నాడు. జానకి రామయ్య.

ఆవాడు అన్నపూర్ణ ప్రయాణం. పద్మనాభరావ్ బజారుకి వెళ్ళుంటే జానకిరామయ్య అన్నాడు "పదిగంటల బండికి అన్నపూర్ణను తీసుకువెళ్తున్నాను"

"నిరభ్యంతరంగా తీసుకవెళ్ళండి." రోజులుగడుస్తున్నాయి. అన్నపూర్ణ ఆడ పిల్లనుప్రసవించింది. అందాలు చిందే ఆచిన్నారి పాపను చూసుకుంటూ కాలక్షేపం చేస్తున్నది అన్నపూర్ణ. ఇంతలో జానకిరామయ్య వచ్చాడు.

"ఏంనాన్నా— సూర్యం సంగతి ఏమన్నా తెలిసిందా?"

"లేదమ్మా....సాయశక్తులా ప్రయత్నించాను. వైతకని చోటు లేదు ఎళ్ళాడున్నాడోఏమో.... ఇది గో మీఆయన టెలిగ్రాం ఇచ్చాడు.... రాత్రి బండికి నిన్ను తీసుకురమ్మని."

"రమ్మని టెలిగ్రాం ఇచ్చారా! కనీసం వచ్చి పాపను చూడలేదు. కదూ!"

ఏంచేస్తాం....ఈ చిన్న పాపను చూచే అదృష్టం వాడికి వుండద్దూ! అయినా అక్కడికేవెళ్తున్నాంకదా అక్కడే చూస్తాడు తనకూతుర్ని"

చిన్నపాప తల్లి వడిలో కూర్చుని పకపకానవ్వుతుంది. సుందరమైన ఆమె వదనంలో, చంద్రునిలో మచ్చవున్నట్లే కుడివైపున నుదుటిమీదమిలమిలా మెరుస్తున్న ఆ నల్లటిపెద్దవుట్టు మచ్చ ఒక ప్రత్యేకమైన అలంకారంగా వుందనే చెప్పాలి.

"సరే!ప్రయాణానికిసిద్ధంకా.... నేనిప్పుడే వస్తాను." అంటూ బయటికి వెళ్ళాడు జానకిరామయ్య.

హారంగా నిట్టూర్చి నాంపల్లి స్టేషనును వదలిపెట్టింది. రైలు, రైలులోని జనం చాలా మంది కునికిపాట్లు పడుతున్నారు. ఈదురుగాలి.... ఎడతెరిపి లేకుండా వానా.... రైలు బండికి తోడుగా వున్నాయి.

"ఏమండి....వచ్చే స్టేషను ఏమిటి!" ఎవరో అడిగారు....

"జనగామ...." అన్నాడు జానకి రామయ్య.

"అబ్బా అప్పుడే హైదరాబాద్ నుండి చాలా దూరం వచ్చామే" అంటూ మళ్ళా ముసుగుతన్ని పడుకున్నాడు అట్లాగే చోటు చేసుకొని ఆ పెద్ద మనిషి వాన ఎక్కువైంది. కటికచీకటి. కాటుకలాంటి కటిక చీకట. పొగరుబోతువాని మీసంలా అడిపిస్తున్న చీకట....ఒకసారి పెద్ద గోలలు అర్తనాదాలు వినిపించాయి. రైలుపడిపోయిందిఅభయంకరనిశీధినిలో,జలజల ప్రవహించేనదిపైవున్న బ్రిడ్జిఅమాంతం కూలిపోవటం వలన రైలు అనదిలో పడిపోయింది ఎంతమంది అసువులు బాశారో ఎంతమంది జీవించారో ఎవరికి తెలుసు? ప్రకృతి విలయతాండవం చేస్తున్నదిఏటుచూసినాబాధలతో మూల్గులు రక్షించేందుకుఎవరున్నారు? ఆపరిస్థితిని అతరాలలో పొదగలేము అంత ఘోరమైన సన్నివేశము.

పెళ్ళికివెళ్ళుతున్నవారు పెళ్ళినుండి వస్తున్నవారు కొత్త పెళ్ళి కూతుళ్ళు పెళ్ళికొడుకులు....పిన్నలు.... పెద్దలూ ఒక రేమిటి ఆదారుణప్రమాదంలో ఎంతమంది అసువులు బాశారో.

నదిఒడ్డున పడివున్న అన్నపూర్ణ మెల్లగా లేచింది జరిగినదంతా తెలుసుకొంది. కొన్ని గజాల దూరంలో పడివున్నతండ్రి శవాన్ని గుర్తించి బావురుమంది తన చిన్న పాప ఎక్కడ అంతా వెతికింది.ఏమో ఈప్రమాదంలో ఎక్కడ పుంటుందో ఎవరు చెప్పగలరు అసలుబతికేవున్నదా.... లేక.... ఇకఆలోచించలేకపోయింది అన్నపూర్ణ.

ప్రకృతి కళ్గించిన వీభత్సములో ఆ వాంతికాగా మిగిలిన వారిని ప్రభుత్వం రక్షించేందుకు ఆస్పత్రులలో చేర్పించారు అదృష్ట వశాత్తు ప్రాణము తగలని అన్నపూర్ణ తండ్రిని కూతురిని పోగొటుకొని మ్రోడులా యింటికి చేరింది.

జరిగినదంతా చెప్పి బావురుమన్న అన్నపూర్ణను ఓదార్చాడు పద్మనాభరావు.

"విచారించకు అను.... అంతా భగవంతునిలీల....కనమేం చెయ్యగలం?" అన్నాడు పద్మనాభరావు.

అన్నపూర్ణ ఆశ్చర్యపోయింది. భర్త ఇంతశాంత్యతా యుతంగా ప్రవర్తించటం ఈ మధ్య ఇదే మొదలు, పద్మనాభరావ్ త్రాగుడు మానివేసి చాలా మారిపోయాడని, భగవద్భక్తి ఎక్కువైపోయిందని పనివనిషిరంగడు చెప్పాడు.

పద్మనాభరావు కోర్టుకి వెళ్ళిన పిదప రంగడ్ని పిలిచి అన్నపూర్ణ అడిగింది.

"ఏమిటి" అయ్యగారిలా అమాంతం మారిపోయారు?"

"అవునమ్మా....యాత్రకంటూ ఈ మధ్య మన వూళ్ళోవారంతా తిరుపతి వెళ్ళారు, అప్పటినుంచి అయ్యగారు చాలా మారిపోయారు.... త్రాగుడు పేకాట అన్నీ మానేశారు, వారుబాగుపడటమే కాదు....నన్ను బాగుచేశారు."

"అదేమిటి?" ఆదుర్దగాఅడిగింది.

"ఏమనుకోకండమ్మా.... అబ్బ చెప్పాలంటే సిగ్గు కూడా వేస్తుంది.... అదే మా ఆడదాన్ని ఈ మధ్య నాయింట్లోంచి వెళ్ళగొట్టాను కోపం వచ్చి....ఆయనగారేమన్నారో తెలుసారంగడూ....ఆడదంటేఏమిటో తెలుసా ఈ సంసారసాగరంలో మనల్ని క్షేమంగా పయనింప చేసే పడవ.... మరచిపోకు....వెంటనే నీ భార్యను తెచ్చుకో...." అన్నారు.... అయ్యగారి మాటలు విన్న పిదప నేను తలూపక తప్పందికాదు" అంటూ ముసిముసినవ్వులు నవ్వుకున్నాడు రంగడు.

అబ్బాస్త్రీనిగురించి తన భర్తఎంతగా వివరిం చారు. సంసారసాగరంలో పురుషునికి స్త్రీపడవలాంటిదట....అవును ఇది మహాసత్యం....అంతా ఆ ఏడుకొండలవాడి చలవ అనుకొన్నది అన్నపూర్ణ ఇంటికి వచ్చిన పద్మనాభరావుతో అన్నది అన్నపూర్ణ.

"ఏమంది....రంగడి భార్యను పడవతో పోల్చారుట.... మరినా మాటేమిటి"

"నీవు ఒక్క పడవ కాదు.... వెయ్యిపడవలతో సమానం కొడుకును కూతుర్ని కూడ దూరం చేసుకున్నా నేనింకాయీ సంసార సాగరంలోపయనించ గలుగుతున్నానంటే దానికి కారణం వేయి పడవల శక్తి నీలో వుండటమే" భర్తను మనస్సులోనే అభినందించుకున్నది అన్నపూర్ణ.

ఏరోయ్ సింగన్నా .... మీయింట్లో పసిపిల్ల ఏడుపు వినుపిస్తున్నది ఎవరి పిల్లేమిటి?" అన్నాడు రాజులయ్య

"ఎవరి పిల్లేమిట్రా.... నాపిల్లె!" అన్నాడు మల్లన్న.

"పడిశాపు లేవోయ్.... వెర్రినాగన్న.... నీకుపెళ్ళన్నా కాలేదు బిడ్డఎక్కడిదిరా?"

"అదేరా.... మొన్న జనగామ రైలు ప్రమాదంలో దొరికిందిరా ఈ పాప చూడముచ్చటగా వుంటే పెంచుకుందామని తీసుకొచ్చాను"

ఆగూడెంలో రాజులయ్య మల్లన్న స్నేహితులు ఒకవాడు రాజులయ్య అడిగాడు.

"పాపకేమని పేరుపెట్టావు?"

"శుక్రవారం దొరికిందికదరా.... ఇంకవేరేపేరెందుకు"

"అంటే లక్ష్మీదేవేనన్నమాట"

"మరి....ఇంకాఏమిటనుకున్నావు" ఇలా అచిన్నారి లక్ష్మిని గూర్చి అనుకుంటూ సంబర పడ్తుంటారు వాళ్ళిద్దరు.

ఇరవై సంవత్సరాలు గడిచాయి లక్ష్మి లాంటి అంద గత్తె చుట్టు ప్రక్కల ఎక్కడా లేదు చక్కని రంగు గుండ్రని మొగం ముచ్చట గొలిపే పలువరస ఆకర్షక మైన అవయవాల పొందికలక్ష్మిలోని ప్రత్యేకతలు.

(ఇంకావుంది)

(8వ పేజీ తరువాయి)

పెంచి పెద్దవాళ్ళను చేశాను....కాని విధి నామీద దెబ్బతీసింది ఇద్దర్ని నాకు కాకుండా చేసింది. కాని-నేను నిరాశ చెందలేదు. పరిస్థితులు పరిహసించి నా జీవితంముండి పారిపోలేదు. ప్రతి నిమిషం జీవితంతో పోరాటం సాగిస్తూ వచ్చాను....బాబు.... నువ్వు పెళ్ళిచేసుకో బాబు.... ఇదేబాబు నాకోరిక....ఆఖరికోరిక...."

"అమ్మమ్మ....వద్దు అమ్మమ్మ....ఈ అవిటివాడని ఈలాగే అంతంగానీ అమ్మమ్మ....ఒక అబలజీవితాన్ని నాకోసం బలిపెట్టదలచుకో లేదమ్మ" అంటూతనదృఢనిశ్చయంవివరించాడు.

"మరి నీభవిష్యత్-"

"ఈపపంచంలో నాలాంటి అనాథలు, అవిటివాళ్ళు ఎంతమందో ఉన్నారు...."

శంకరం మాటలు ఆమెకు వినబడలేదు. పిచ్చిగా చూసింది- "బాబు" అని గట్టిగా అరిచింది.

శంకరంపై ప్రేమ తన నిస్సహాయ స్థితి తలుచుకొని కుమిలిపోయింది. ఒక్కతుణం నిశబ్దం తాండవించింది.

"బాబు. నీనిశ్చయంమార్చుకోవా"

కళ్ళల్లో నిరాశ తొంగిచూచింది, బాధ కాల్చివేస్తున్నది ఆమెను.

"అమ్మమ్మ...."

మాట పెగలలేదు శంకరానికి

"బాబు-"అంతేమాట పెగలలేదు అన్నపూర్ణమ్మకు.

పశ్చిమపక్కున చేరిన ప్రభాకరుని పసిడిరంగు వెలుగు కిరణాల్లో ఆమె ప్రాణం కలిసిపోయింది.

హృదయభారం తీరేవరకు ఏడ్చాడు. శంకరం....తరువాత పరిస్థితులు తలుచుకొని స్తంభీభూతుడై పోయాడు. అతనికళ్ళు మధ్యాహ్నపు వేడి ఇసుకలా మండసాగినాయి. గాఢంగా నిట్టూర్చాడు. దూరంగా వినిపించే నక్కల కూతలు నవనాడుల్లో జీర్ణించుకొనిపోయి ఏదో భయాన్ని బయటపెట్టాయి.

పిడికిలి బిగించాడు.... అప్పుచేసి దహనం చేశాడు, అన్నపూర్ణమ్మ చనిపోయినట్లు సరోజ వాళ్ళకు ఉత్తరం వ్రాశాడు.

జవాబు రాలేదు....

ఆరునెలలు కాలగర్భంలో కలిసిపోయినాయి. శంకరానికి జీవితంపై ఆశాంతి రోత పుట్టింది. ఆరు నెలలలో అనేకసార్లు చావువస్తే బాగుంటుంది అనుకున్నాడు. సమంగా అన్నం వండుకోక, తిండితినక, కంటినిండా నిద్రపోక తన భవిష్యత్ గురించి, గమ్యం తెలియని తనజీవితం గురించి ఆలోచించేవాడు, భవిష్యత్‌ను గురించి భయపడేవారు....ఆడపిల్లలు బరువైన ఇద్దరు ముగ్గురు శంకరాన్ని పెండ్లి చేసుకోమని ప్రోత్సహించారు. కాని నిరాకరించాడు శంకరం దృఢనిశ్చయంతో-

ఆకాలవర్షాలకు వరదలువచ్చాయి. పంటలుకొట్టుకు పోయాయి. కష్టాలన్నీ ఒకేసారి వస్తాయి. శంకరం విసిగిపోయారు. పరిస్థితులతో పరమాణువులా మారిపోయాడు. సరోజ దగ్గిరకువెళ్ళాలను కున్నాడు....ఒకసారి ఆ మెను చూడాలనుకున్నాడు....అంతేఅయలు దేరాడు.... (యింకావుంది)

యుక్తి

చెల్లాయిలూ, తమ్ముళ్ళూ;

తాడెక్కేవాణ్ణి కూడా తలదన్నే వాడుంటాడనే సామెతను మీరు వినేవుంటారు, కనుక ఏవిషయంలోనైనా సరే తామే గొప్పవారమనుకొని విరవీగడం తెలివితక్కువతనం. తమను మించిన ఘనులుంటారనే భావం కలిగి నమ్రతగా ప్రవర్తించడం వివేకము ఉత్తముడైన వ్యక్తికి అలసభావంతో అన్యాయము తలపెట్టి అతనువేసిన పైఎత్తుకు చిత్తయి హాహాకుడైన ఒక ఆసామి కథను ఇప్పుడు మీకు చెప్తాను:

పూర్వకాలంలో ఒక గ్రామంలో రంగదాసు అనే రైతుభక్తుడు వుండేవాడు. అతను చాలా బీదవాడు. కనుక రోజూ ఊళ్ళో యాచనవారం చేసుకొని జీవించేవాడు.

రంగదాసువద్ద ఒక సుగుణంవుంది. అదేమిటంటే తాను యాచనవారం చేస్తూ సంపాదించేదాంట్లో రోజూ ఇంతో అంతో మిగిల్చేవాడు.

కొంతకాలానికి రంగదాసు ఈ విధంగా ప్రోగుచేసిన సొమ్ముతో ఒక వజ్రం కొన్నాడు.

ఒకసారి రంగదాసుకు కాశీ క్షేత్రాన్ని సేవించాలని బుద్ధిపుట్టింది. అయితే ఆకాలంలో ఇప్పటిమల్లే రైళ్ళూ, మోటార్లూలేవు. పైగాబాటసారులకు దారులలో దొంగలు, దోపిడీగాళ్ళ భయంకూడా ఎక్కువగా వుండేది. అందుచేత రంగదాసు తన కష్టార్జితమైన వజ్రాన్ని చిరపరిచితుడైన ఒక ఆసామివద్ద దాచిపెట్టి కాశీయాత్రకు బయలు దేరాడు.

కొంతకాలం తరువాత రంగదాసు స్వగ్రామానికి తిరిగి వచ్చాడు.

ఒకనాడు అతనికి తన వజ్రపు సంగతి గుర్తుకువచ్చింది. వెంటనే దానిని దాచిపెట్టిన ఆసామి వద్దకు వెళ్ళి తన వజ్రం ఇవ్వమనిఅడిగాడు. అప్పుడాసామి తాపుడు అసలు తనకా విషయమే తెలియనట్టు నటిస్తూ, "మింగమెతుకు లేదు మీసాలకు సంపెంగ నూనట"తిన తిండిలేని నీమొహానికి వజ్రమా వజ్రం....అయినా నువ్వు నాకెప్పుడిచ్చావయ్యా దాన్ని" అనిదబాయించాడు.

సాక్ష్యాధారాలేవీ లేనికారణంగా గత్యంతరంలేక రంగదాసు అట్లాగే ఆలోచనలో పడిపోయాడు. కానీ పట్టో అతనికో చక్కని ఉపాయం తట్టింది: వెంటనే గ్రామాధికారుల వద్దకూ ఇతర పెద్దమనుషుల వద్దకూ వెళ్ళి వారిని వెంటబెట్టుకొని తన వజ్రం కాశేసిన ఆ సామి ఇంటికి వెళ్ళాడు. వారందరినీ అచ్చట సమావేశ పరిచి ఆఆసామి సమక్షంలో జరిగిన విషయమంతా పూసగ్రుచ్చినట్లు చెబుతూ, నేను కాశీవెళ్తూ రెండు వజ్రాలు ఇతనివద్ద దాచిపెట్టాను," అన్నాడు. ఈమాటలు వినడమే తడవుగా ఆఆసామి కాలువడిన త్రాచు పాములా ఉగ్రకోపంతో లేచి," శుద్ధ అబద్ధం ఇతని మాటలు నమ్మకండి. ఒకవజ్రాన్ని మాత్రమే ఇతను నావద్ద దాచిపెట్టాడు," అంటూనే చప్పున వాలుకత్తి తీసుకున్నాడు. కాని ఫలితం శూన్యం తరువాత రంగదాసు సంగతంతా వివరించిచెబుతూ చిన్న అబద్ధం ఆడాల్సి వచ్చినందుకు పెద్దలకు క్షమాపణలు తెలుపుకున్నాడు. వారు రంగదాసుచాతుర్యాన్ని కొనియాడుతూ, మిత్రద్రోహం తలపెట్టిన ఆఆసామిని నిందిస్తూ తమ తమ ఇండ్లకు వెళ్ళారు.

అన్నయ్య:-

వసంతకుసుమాకరము
అతిమూత్రము,మదుమేహమునివారించుచు
బలమునిచ్చును
సిద్ధమకరధ్వజము
రక్తపుష్టి నరములపటుత్వము బలము
సంతోషము కలిగించును.
సువర్ణక్షీరాదిరసము
అగ్నిమాంద్యము అజీర్తి పోగొట్టును.
శాస్త్రీయమైన ఆయుర్వేద దోషధములు లభించును
శ్రీభుజంగరాజౌషధశాల
తాళ్లరేవు(పోస్టు)తూర్పుగోదావరిజిల్లా

ప్రఖ్యాత సినీనటులు
పద్మనాభం, వల్లం సరసింహారావు, పెరుమాళ్లు
ప్రమీల, ఇందిర, రాజలక్ష్మి, విమల, బృంద, లతో
ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం, హైదరాబాద్ సమర్పించు
రేఖా అండ్ ముకేశ్ ఆర్ట్సు మదరాసు వారు
రవీంద్రభారతిలో
ప్రదర్శించు నాటకములు
14-1-63 రాత్రి 9-30 గం॥లకు సోమవారం
కాళహస్తి మాహాత్మ్యం
(సినిమా అనుసరణ)
17-1-63 రాత్రి 9-30 గం॥లకు గురువారం
శాంతినివాసం
(సినిమా అనుసరణ)
రేట్లు: రూ 10, 5, 3 అండ్ 1.50.
టికెట్లు దొరకు స్థలములు.
(1) కింగ్సువే స్టోర్సు రాష్ట్రపతిరోడు, సికింద్రాబాదు (ఫోన్: 72358)
(2) రవీంద్రభారతి, హైదరాబాదు (ఫోన్: 88672)
(3) ఆప్టికల్ ప్యాలెస్, అబిడ్‌రోడ్, హైదరాబాద్ (ఫోన్: 5508)
నోటు:- ప్రతిరోజు నాటకము తరువాత సికింద్రాబాద్‌కు బస్సులు ఏర్పాటుచేయబడినవి
శ్రీ పసల సూర్యచంద్రరావుగారు అధ్యక్షత వహించెదరు.

నేడే ఆఖరి రోజు
బసంత్ టాకీస్ - హైదరాబాద్
నేడు 3 ఆటలు: 2-30, 7-30, 10-30
పక్షిరాజావారి: 'ఆజాద్'
తా॥ దిలీప్‌కుమార్, మీనాకుమారి, ప్రాణ్, ఓంప్రకాశ్
శాయి, సుబ్బులక్ష్మిచే నృత్యములు.

4 వ సంయుక్త వారం!
ఈగల్ ఫిల్మ్స్:
★ ప్రొఫెసర్ ★
(ఈస్టుమన్ కలర్)
తా: షమ్మీకపూర్, కల్పన, వర్నిక్ చౌదరి, ప్రతిమాదేవి, లలితాపవార్.
రాయల్ హైదరాబాద్ & నటరాజ్ (నూతన థియేటర్) మహబూబ్ కాలేజీ ఎదుట, సికింద్రాబాద్
ఆటలు: 2-30, 7-30, 10-30.
మరియు ప్రకాశ్-గుల్బర్గా. సాదియా-బారంగాబాద్.
—సుహేశ్వరి పిక్చర్స్ విడుదల.

(హైదరాబాదు లయన్స్ క్లబ్ సహాయముతో)
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన
హైదరాబాదు పిల్లల సహాయతా సంఘముచే తమ సేవా కార్యక్రమాల సహాయార్థం
సమర్పించుచున్న ఉత్తమ కళాఖండములు:
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మద్రాసు కళాక్షేత్రముయొక్క రుక్మిణీదేవి అరుండాల్సచే
ఉషాపరిణయం - పాదుకా పట్టాభిషేకం - గీతాగోవిందం
(రామాయణం)
1963 ఫిబ్రవరి 1, 2, 3 తేదీలు
రవీంద్ర భారతి (నేషనల్ థియేటర్) హైదరాబాదు నందు ప్రదర్శించబడును.
పబ్లిక్ గార్డెన్ వద్ద)
ప్రవేశ రుసుము: రిజర్వేషన్‌తోగల సీజన్ టికెట్లు: రు. 100, 60, 40, మరియు 25.
ప్రతిరోజు రిజర్వేషన్‌తో రు. 50, 25, 15, 10 రిజర్వేషన్ లేకుండా రు. 5, 3.
టికెట్లు లభించు ప్రదేశములు: హైదరాబాదు: (1) ప్రభాత్ టాకీస్, కాచిగూడ. (2) జాన్ అండ్ కంపెనీ, అబిడ్ రోడ్. (3) క్వాలిటి ఎస్ప్రెసో, అబిడ్ రోడ్ (4) ముకుంద్ ఎలక్ట్రికల్స్, సుల్తాన్ బజార్. (5) న్యూ గ్రేట్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, బ్యాంక్ వీధి. (6) జాజ్‌మహల్ హోటల్, అబిడ్ రోడ్ అండ్ సుల్తాన్ బజార్.
సికింద్రాబాద్: (1) దక్కన్ క్రానికల్, సరోజినీదేవి రోడ్. (2) కెనరా బ్యాంక్ లిమిటెడ్ రాష్ట్రపతి రోడ్, (3) క్వాలిటి హార్డ్‌వేర్, (4) జాజ్‌మహల్ హోటల్.
(BAHAR)

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

జనవరి 14 సోమవారం

ఉ॥ 6-30 సుప్రభాత్ (విజయవాడ నుండి రిలే), 6-35 కార్యక్రమ వివరణ, 6.40 అం॥వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి, శ్రావణి, 7-00 తె॥వా, 7-15 నేటి విశేషము, 7-20 విజయవాడ వలె, 7.30 దేవభక్తి గీతాలు, 7-45 లంబాదాస్ అప్పే. ఖయాల్, 8-00 అం॥వా, 8-15 లలిత సంగీతం, 8-30 త్యాగరాజోత్సవాలు, 10-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-50 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 కె. ఆర్. సుబ్రహ్మణ్యఅయ్యర్ 1-30 వయొలిన్: నీలయవిద్వాంసుడు 1-40 హిం॥వా, 1-50 తె॥వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ॥వా, 2-30 హైదరాబాద్ బి వలె, 3-30 ప్రసార సమాప్తి.

8-00 విజయవాడ వలె, 8-00 నవరంగిడి, సంగీత నృత్య కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 5-00 త్యాగరాజ ఉత్సవాలు.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 పాంతీయ వార్తలు, 6-20 హిందీలో కదంబ కార్యక్రమం, 7-00 తె॥వా, 7-15 రూపకము (ఉర్దూ) 7-30 ముంతాజ్ కలం, 7-30 ఉ॥వా, 7-45 హైదరాబాద్ బి వలె, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 హైదరాబాద్ బి వలె, 8-00 నేటి విశేషం, 9-00 అం॥వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 మదరాసు నుండి రిలే, 10-30 అం॥వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోహెర్జ్)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-30 ప్రసార సమాప్తి.

9-45 హైదరాబాద్ ఎ వలె, 10-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వాతావరణ సూచన, 2-10 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్. 2-30 ప్రసార సమాప్తి.

4-00 హైదరాబాద్ ఎ వలె, 5-00 ప్రసార సమాప్తి.

60.13 మీ (4990 కిలోహెర్జ్)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె॥వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 మద్రాసు నుంచి రిలే, 8-55 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 9-30 భోధయం, 6-35 ప్రసార తరంగిడి, 6-45 భక్తిరంజని, హైదరాబాద్ నుండి రిలే, 7-00 తె॥వా, 7-15 నేటి విశేషము, 7-20 సంగీత శిక్షణ, 7-30 త్యాగరాజ కృతి సమామ్నాయం) రాధ, జయలక్ష్మి, 8-00 అం॥వా, 8-15 హిం॥వా, 8-30 త్యాగరాజ ఉత్సవము, (మద్రాస్ నుండి రిలే), 9-00 వార్తల వ్యాఖ్య, 9-05 త్యాగరాజ ఉత్సవము, 10-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 నేదునూరికృష్ణమూర్తి, 1-30 భక్తిగీతాలు, 1-50 తె॥వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రత్యేక ప్రసారము

3-00 ఆరాధన సంగీత రూపకము 4-00 నవరంగిడి - సుప్రశాంతి స్త్రీల ప్రత్యేక సంగీత నృత్య కార్యక్రమం, 5-10 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 పాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె॥వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 త్యాగరాజ ఉత్సవం. (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుంచి రిలే, 8-55 నేటి అంశము, 9-00 అం॥వా, 9-15 (ఢిల్లీ నుండి రిలే). 9-30 రామదాసు కీర్తన, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మేజోళ్లు, కుట్టుపని, అల్లికపని పరిశ్రమలు

యెక్కువ యంత్రపరికరాలు, ముడిసరుకుల సరఫరాకు చర్యలు

న్యూఢిల్లీ, జన 12

దేశంలో మేజోళ్ళ తయారీ పరిశ్రమను ప్రణాళికాబద్ధమయిన అభివృద్ధికి సహాయము చేయటానికిగాను యీ పరిశ్రమకు చెందిన అఖిలభారత సంస్థ నొకదాన్ని యేర్పాటు చేయాలని భారతప్రభుత్వం సూచించింది. అట్టి సంస్థకు ప్రభుత్వం అవసరమయిన సహాయాన్నంతా సమకూర్చి దాన్ని ప్రోత్సహించగలదు. అయితే మేజోళ్ళతయారీ, కుట్టుపని, అల్లికపని పరిశ్రమ నిర్వహణా బృందము సిఫారసు చేసినట్లుగా, అఖిల భారత చేనేతపరిశ్రమ బోర్డు పద్ధతిలో, ఈపరిశ్రమకు ఒకబోర్డును యేర్పాటు చేయవలసిన అవసరము లేదని ప్రభుత్వము తలుస్తున్నది.

మేజోళ్ళతయారీ, కుట్టుపని, అల్లికపని పరిశ్రమలకు యెదురౌతున్న వేర్వేరు సమస్యలను పరిశీలించి, ఈ పరిశ్రమలలో ఆధునిక పద్ధతులు ప్రవేశపెట్టి వీటిని అభివృద్ధి పరచటానికి గాను తగు విధానాలను సూచించటానికయి 1961 అక్టోబర్‌లో ఈ నిర్వహణా బృందం ఏర్పాటు చేయబడింది. ఈ బృందము చేసిన సిఫారసులను చాలా వాటిని ప్రభుత్వము సమ్మతించింది. మేజోళ్ళతయారీ, అల్లికపని పరిశ్రమలను, వాటికి అధునాతన యంత్రాలను సమకూర్చుట ద్వారా పరిమితముగా అభివృద్ధి పరచాలని, ఈ వస్తువులను విదేశాలకు ఎగుమతిచేయటానికి తగిన హామీలను కల్పించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వము సమ్మతించింది.

అల్లికపని పరిశ్రమ విషయములో యీ అభివృద్ధి పరిమితమై ఉంటుంది. ఇది అంతర్జాతీయ మార్కెట్టుకు సరిపోయే రకరకాల వస్తువుల తయారు చేయగల ఎనిమిది అధునాతన యంత్రాలను యేర్పాటు చేయబడుతాయి. కాశీప పనివంటి కొన్ని రకాలయిన అల్లికపనులు కుటీరపరిశ్రమకు ప్రత్యేకించబడినవి. జమ్ము, కాశ్మీర్ లోని ఈఅల్లికపని పరిశ్రమను, దాని అవసరాలను తెలుసుకొని సహాయముచేయటానికిగాను సరియైన పద్ధతులలో యేర్పాటు చేయాలన్న ప్రతిపాదనను గూడా ప్రభుత్వము సమ్మతించినదిం పస్త్రోత్పత్తి దానికి సంబంధించిన ఇతర సంస్థల పాత్ర్యాంశాలలో మేజోళ్ళ తయారీ టెక్నాలజీని చేర్పటానికి చర్యలు తీసుకోబడినవి. మేజోళ్ళ నూలును సరసమయిన ధరకు అపరిశ్రమకు తగినంత అందజేయు విషయమయి చేయబడిన కొన్ని సిఫార్సులను గూడా ప్రభుత్వము సమ్మతించింది

జాతీయ చిన్న పరిశ్రమల కార్పొరేషన్ ప్రారంభించిన అద్దెకానుగోలు

భారత సైనికులకు దుప్పట్లు

ఇటలీ ప్రధానిచే బహూకరణ

న్యూఢిల్లీ, జనవరి 12

భారత సైనిక సిబ్బందికి ఇటలీ ప్రధాని శ్రీ అమింటోర్ ఫాన్‌ఫనీ బహూకరించిన ఒకవెయ్యి దుప్పట్లు యిక్కడకుచేరాయి. ఇటలీవైమానిక దళానికిచెందిన ఒక విమానములో ఇవి యిక్కడకు పంపబడినాయి. ఇటలీ నుంచి మన సైన్యానికి అందమన్న దుప్పట్లలో మొదటి యిదళగా యివి యిక్కడకు దేరవేయబడ్డాయి. యీ విమానము పాలం విమానాశ్రయంలో దిగినప్పుడు ఈ కానుకను స్వీకరించడానికి భారత దేశములో యిటలీ రాయబారి డాక్టర్ కె. జి యుస్టిడెల్ జియార్డినో, ఆయన కొంటఉండే ఇటలీ సైనిక, వైమానిక, నౌకా సైనికోద్యోగి మేజర్ గాస్కాక్విరాజ్యాంగ భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ, విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు విచ్చేశారు.

స్వామి వివేకానంద శతజయంత్యుత్సవాలు

మద్రాసులో కేంద్రార్థికమంత్రి ప్రారంభించే సూచన

మద్రాసు, జనవరి 12

స్వామి వివేకానంద శతతమజయంత్యుత్సవాలకు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ యీనెల 20న యిక్కడ ప్రారంభోత్సవము చేస్తారు స్వామివివేకానంద శతాబ్ద్యుత్సవాల సందర్భములో ప్రశాంత ఫేరీలు, పేదలకు అన్నదానము, భక్తిరస ప్రధానమయిన పాట కార్యక్రమం, వేదాంత విషయాలపై చర్చలు మొదలయినవి నిర్వహించబడతాయని ఉత్సవ సంఘ కార్యదర్శి నిన్నయిక్కడ విలేఖరులకు చెప్పారు.

వరంగల్ జిల్లా ప్రెస్ ఎక్రెడిటేషన్ కమిటీ

న్యూఢిల్లీ, జనవరి 12

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వరంగల్ జిల్లా ప్రెస్ ఎక్రెడిటేషన్ కమిటీని, జిల్లా కలెక్టరు అధ్యక్షతన నియమించింది. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, "ఆంధ్ర పత్రిక" విలేఖరి శ్రీ ఎం. ఎస్. ఆచార్య (వరంగల్) "పరారె" సంపాదకుడు శ్రీ జలీల్ అహ్మద్ (వరంగల్) గారలు యీ సంఘం సభ్యులుగా నియమించబడినారు. జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఆ కమిటీ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

రాకపోకలు

యస్. సి. పి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్, జనవరి 18 వ తేదీన సా॥ 5-40 గంటలకు బెంగుళూరునుంచి హైదరాబాదుకు వస్తారు రాష్ట్రప్రభుత్వాన్ని విశ్వవిద్యాలయ అధికారులనూ, విద్యాసంస్థల అధిపతులను కలిసి, ఆతర్వాత యస్. సి. పి. డైరెక్టరేటు, యూనిట్లను సందర్శించి, జనవరి 14 వ తేదీ సా॥ 8-05 గంటలకు హైదరాబాదు నుండి బయలుదేరి న్యూఢిల్లీకి వెళుతారు.

కేంద్ర ఆహార వ్యవసాయ శాఖల ఉపమంత్రి శ్రీ ఎ. యం. థామస్, జనవరి 16 వ తేదీ రా॥ 7-35 గంటలకు బెంగుళూరు నుంచి విమానంలో హైదరాబాదుకు వస్తారు. ఆయన ఇక్కడ లేక్ వ్యూ అతిథిగృహంలో బసచేస్తారు.

పరిశ్రమల శాఖా మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య యీ నెల 17 వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు సికింద్రాబాదు నుంచి బయలుదేరి రాజమండ్రి వెళుతారు. ఆక్కడి నుంచి రామచంద్రాపురం, కాకినాడ, పామర్లకోటలకు వెళ్లి జనవరి 20 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

చిత్రసమీక్ష

ఇరుగు పొరుగు

కీ. శే. బళ్ళారి రాఘవాచార్యులవారికి అంకితమివ్వబడ్డ కళా ప్రపూర్ణ థియేటర్సు వారి "ఇరుగు పొరుగు" తెలుగుచిత్రం యీనెల 11న (శుక్రవారంనాడు) బంటనగరాలలోని సాగర్, మనోహర్‌లలో వాణీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సుచే విడుదల చేయబడినది. దీని దర్శకనిర్మాతలు శ్రీయుతులు సి. విజయసారథి ఐ. ఎస్. మూర్తి. ఆరుద్ర కొసరాజు ప్రభృతుల పాటలకు మాస్టర్ వేణు సంగీతము సమకూర్చారు. శ్రీ కొండెపూడి సంభాషణలు వ్రాశారు.

ఎన్. టి. రామారావు, రేలంగి, సి.ఎస్.ఆర్. గుమ్మడి. కృష్ణకుమారి, సంధ్య, నిర్మల, బాలయ్య బాలకృష్ణ శోభన్ బాబు, మద్దాలి, రామకోటి, అల్లు రామలింగయ్య, బాబు, కె. ఎస్. రెడ్డి. ధర్మరాజు, బేబీ లత మొదలైనవారు నటించారు. నాగయ్య, టి.ఆర్. రాజకుమారి. జానకి, ఇ. వి. సరోజ, ఎల్. విజయలక్ష్మి, గిరిజ గెస్టు ఆర్టిస్టులుగా దీనిలో నటించారు. సి. వి. శ్రీనివాస్, జిక్కి, జానకి, మాధవపెద్ది, యిత్యాదులు చిత్రంలో వేపథ్య గాయకులుగా వున్నారు.

శ్రీ శైలజానంద ముఖర్జీ వ్రాసిన బెంగాలీకథ "అభినవ నౌకా" చిత్రం ఆధారంగా ఇరుగు పొరుగు చిత్రం నిర్మించబడినది. ఈ చిత్రం ప్రారంభమయ్యే సమయంలో నటీనటుల పేర్లతోపాటు కీలక దృశ్యాలు కూడ చూపటం ఇరుగుపొరుగు చిత్రానికి ఒక ప్రత్యేక ఆకర్షణగా రూపొందింది. ఈ చిత్రంలో ఔట్‌డోర్ దృశ్యాలు లేకున్నప్పటికీ మొదటినుంచి చివరకు చివరదము తొణికిసలాడింది. గారాబంగా పెరిగిన యువతీ యువకుల (కృష్ణకుమారి, ఎన్. టి. రామారావు) పరస్పర ప్రణయ కవ్వింపులు మునలి మొగడు, పడుచు భార్య (రేలంగి, సంధ్య)ల ప్రేమ కలాపాలు. ప్రేక్షకులకు అనందాన్ని చేకూరుస్తాయనటంలో సందేహమేమీలేదు. ఈ చిత్రంలోని పాటలన్నీ చాలవరకు హిందీ ట్యూనులకు చెందినవై వున్నవి. వాటిలో ఎటుచూచినా కురిసే కన్నీరే నికసించిన కలలే శిలలాయె "అన్న పాట, "మబ్బులచాటున చంద్రునిలా పొదమాటున దాగిన చిన్నవాడా" అన్న మరోపాట చాలా బాగున్నది. వాల్గవ తరగతి ప్రేక్షకుల ఆదరాభిమానాలను చూరగొనే స్థితిలో వున్నదీ చిత్రం. ముఖ్యంగా రవి-చిత్ర (ఎన్. టి. కృష్ణకుమారి, రేలంగి సంధ్య) పాడిన యుగళగీతాలు సామాన్య ప్రేక్షకుని మనస్సుకు హాయినిచేకూర్చే స్థాయిలో వున్నవి. గుర్రప్పందాల పిచ్చి, మాతృహీనులైన పసిపిల్లల ఊహాపోహాలు బిడ్డలు కరువైన తలిదండ్రులభావాలు, తల్లిలేనిపిల్లలను మక్కువతో ప్రేమించే తండ్రిమనసు, వేశ్యవాడలో కాలక్షేపంచేసే వెలయాలి హృదయ పరివర్తన ఇరుగుపొరుగు నివసించే చిన్న వర్గాలకుచెందిన కుటుంబీకులు యెదుర్కొనే వివిధసమస్యలకు చెందిన సన్నివేశాలు యీచిత్రంలో కోకొల్లలుగా వున్నవి. ఇరుగుపొరుగు చిత్రంలో శీలగా గోచరించే వంగ దేశపు వాతావరణం చిత్రానికి వన్నె తెచ్చింది. ఈ చిత్రాన్ని తిలకించిన ప్రేక్షకులు దీనిని ఒకవినోదచిత్రంగా పేర్కొనటంతాయం

నేటి రాత్రి
విజయా వారి:
జగదేకవీరుని కథ (తెలుగు)
సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు.
తా: ఎన్. టి. రామారావు. రేలంగి, రాజనాల, గిరిజ.
జగత్ టాకీస్- హైదరాబాద్
ఆటలు: 1-30, 7-30, 10-45.

రేపు ఉ॥ 11-0 గం.
ఆట మరియు జనవరి 15, 17 తేదీలు:
సో॥ 2-0 గం॥
ఇంటిగుట్టు
తా: ఎన్. టి. రామారావు, రేలంగి, సావిత్రి, రాజసులోచన.
కమల్ టాకీస్
చాదర్ ఘాట్.

19 వ సంయుక్త వారం
రాజలక్ష్మి ప్రొడక్షన్స్:
రక్త సంబంధం
(తెలుగు)
దర్శకుడు: వి. మధుసూదనరావు
సంగీతం: ఘంటసాల
రాహత్- ముషీరాబాద్
ఆటలు: 2-00, 7-30, 10-30.
—యునైటెడ్ యూ రిలీజ్.

నేడే చూడండి!
శాంతినివాసం
తా॥ నాగేశ్వరరావు, శాంతారావు, రమణారెడ్డి, దేవిక, రాజసులోచన,
కమల్ టాకీస్-హైదరాబాద్
ఆటలు: 2-00, 7-30, 10-45

నేటి రాత్రి నేటి రాత్రి
వర్మా ప్రొడక్షన్స్:
ఆంఖ్ మిచోలి
తా॥ మాలాసిన్హా, శేఖర్, వజీర్.
దర్శకత్వం: రవీంద్రదేవ్
సంగీతం: చిత్రగుప్త.
లిబర్టీ- జనీర్‌బాగ్. ప్రకాశ్- మంగళ్‌హాట్
రెండు థియేటర్లలో 4 ఆటలు: ఉ॥ 12-00, 2-30, 7-30, 10-00
మినర్వా-సికింద్రాబాద్
నేడు: రేపు 3 ఆటలు: 2-30, 7-30, 10-30
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం!
విజయగోపాల్ ప్రొడక్షన్స్:
చిట్టితమ్ముడు
దర్శకత్వం: తిలక్. సంగీతం: పెండ్యాల.
తా॥ శాంతారావు, రాజనాల, రమణారెడ్డి, రాజసులోచన, మార్యశాంతం. గెస్టు తారలు: జగ్గయ్య, దేవిక.
సెలెక్టు-బొల్లారం నూర్‌మహల్-అంబర్‌పేట
ఆటలు: 2-00, 7-30, 10.30.
4వ వారం! మార్కండేయ-వరంగల్
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
జెమిని వారి:
పైగామ్
తా॥ దిలీప్‌కుమార్, వైజయంతిమాల, బి సరోజాదేవి
పండరీబాయ్, జానీవాకర్
అశోక్- హైదరాబాద్
ఆటలు: 2-15, 7-30, 10-35.

10 వ సంయుక్త వారం!
పారిధి స్టూడియోస్:
ఆత్మబంధువు
దర్శకత్వం: రామకృష్ణ.
దీపక్ రాజేశ్వర్
ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 7-30, 10-30
—నవయుగ.

నేటి రాత్రి నేటి రాత్రి
సుబోధ్ ముఖర్జీస్ ప్రొడక్షన్:
"జంగ్లీ" (ఈస్టుమన్ కలర్)
తా॥ షమ్మీకపూర్, సైరాబాను, లలితాపవార్.
నిర్మాత అండ్ దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ
సంగీతం: శంకర్-జైకిషన్
నౌరంగ్- హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.
ప్రత్యేక ఏర్పాట్ల వల్ల, ఆటలందు వేళల్లో మార్పులేదు.

రేపే సా॥ 2-00 గం॥ గొప్ప విడుదల

ఎమ్. ఏ. బి. పిక్చర్స్:

* ఎదురీత *

(తెలుగు)



దర్శకత్వం: బి. ఎస్. నారాయణ్ — సంగీతం: కె. వి. మహదేవన్

తా: శాంతారావు, రేలంగి, రమణారెడ్డి, పద్మవాతం, కృష్ణకుమారి, గిరిజ, శారద, హేమలత.

బసంత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 2-0, 7-30 మరియు 10-30.

మరియు రాజరాజేశ్వరిటాకీసు - వరంగల్.

విమానంనుంచి క్రిందికి కాల్పుల అభ్యాసం

హైదరాబాదు, జనవరి 12

హైదరాబాదులోని ఎయిర్ ఫోర్సు స్టేషను హైదరాబాదుజిల్లా, మేర్చల్ తాలూకాలోని పామీర్ పేట రేంజీలలో విమానమునుంచి భూమిమీదికి కాల్పుల అభ్యాసము చేస్తుంది. 1963 జనవరి 25వ తేదీనుంచి ఫిబ్రవరి 12వ తేదీవరకు ఉదయము 7 గంటలనుంచి సా. 4 గంటలవరకు యీ అభ్యాసం జరుగుతుంది.

ఈ సందర్భములో ఏగ్రామాన్ని ఖాళీచేయ నవసరములేదు. ప్రమాద ప్రాంతములోని అడ్రిసపల్లి, పాన్నాల్ గ్రామాలలో మోటలు నిలిపివేయ బడుతాయి. కాల్పుల అభ్యాసము జరుగునమయములోమనుషులుకానీ, పశువులుకానీ ప్రమాద ప్రాంతములో ఉండకూడదు, లేదా ప్రవేశించకూడదు. రేంజీలలో సైనికాధికార్లు ఉపయోగించిన వస్తువులను వేటినీ ఎవ్వరూ ముట్టకూడదు. పేలని తూటాలు కనిపిస్తే ఎవ్వరూ వాటిని తాకకూడదు. అంతేగాక వాటి వద్దకుకూడా వెళ్లకూడదు. ఇలాంటి తూటాలు కనిపించినట్లయితే తక్షణమే ఆ సంగతిని గ్రామాధికార్లకు తెలియజేయాలి, అప్పుడు వారావిషయాన్ని ఆయా పోలీసు స్టేషన్లకు తెలుపుతారు.

కాల్పుల అభ్యాసం మూలముగా ఎవరైనా వ్యక్తులకుకానీ, ఆస్తులకుకానీ ఏమైనా నష్టము సంభవిస్తే నష్ట పరిహారము కొరకు నష్టం జరిగిన వారము రోజులలోపుగా సైన్యాధికార్లవెంట ఉండడానికి పంపబడే రెవెన్యూ అధికారికి దరఖాస్తులు దాఖలుచేయాలి. తరువాత వచ్చే దరఖాస్తులు పరిశీలించబడవు.

అత్యవసర పరిస్థితి- యువకుల కర్తవ్యం

విద్యార్థులలో నేడు విశేష చైతన్యము కానవస్తున్నది. ఇది అత్యంత ముదావహము. యన్.సి.సి. కార్యక్రమము ఇదివరకటికన్న పెద్దయెత్తున సాగించాలనే నిర్ణయము జరిగినది. తదనుగుణముగా విద్యార్థిలోకమంతా మనస్ఫూర్తిగా సహకరించవలసి ఉంటుంది. ఇదివరలో అక్కడక్కడ కానవచ్చిన క్రమశిక్షణా రాహిత్యము ఇంకటితో శాశ్వతముగా సమసిపోవాలి. యువజనుల కర్తవ్యాలన్నింటితో పాటు విద్యార్థుల ప్రత్యేక కర్తవ్యాలు కూడా గుర్తింపబడాలి. నేటి అత్యవసర పరిస్థితి అంతే దేశసామర్థ్య పరీక్షఅనీ, ఆపరీక్ష ఒక్క యుద్ధ రంగములో మాత్రమే కాక సమస్త రంగాలలో జరుగుతోందనీ తెలుసుకోవాలి. నేటి శాస్త్రవిజ్ఞానము ఉద్యోగ సముపార్జనకో లేక ప్రయోగశాలలో కాక దేశసంరక్షణకై ఉద్దేశింపబడినట్లు పునర్వ్యవస్థీకరణ జరగాలి. ఈ నూతన వ్యవస్థ దృష్ట్యా విద్యార్థుల దృక్కోణము ఎంతో మారవలసి ఉంటుంది" అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార న్యాయశాఖల మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు 1963 జనవరి 6వ తేదీ రాత్రి ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రమునుంచి "అత్యవసర పరిస్థితి-యువకుల కర్తవ్యము" అనే విషయముపై ప్రసంగిస్తూ అన్నారు. ఆయన ప్రసంగము పూర్తి పాఠము దిగువవ్రాయబడింది.

మన దేశము శాంతిశాముకదేశం. మనజాతి ఎన్నడూ ఒకరితో కయ్యానికి కాలుదువ్వలేదు. మరొకదేశముపైన దాడి చేయలేదు. ఒకరి భూభాగముపైన కన్ను వేయలేదు. విశ్వమానవ సౌభ్రాతృత్వానికి, శాంతి యత సహజీవనానికి మనమే బాటలు వేశాం. ఎంత విషమసమస్యనయినా సరే సామరస్యము ద్వారా పరిష్కరించ వచ్చునని విశ్వసించాము, ఆ విశ్వాసాన్ని పురస్కరించుకొని అనేక సమస్యల పరిష్కారముతో సముచిత పాత్ర నిర్వహిస్తూ వచ్చాం. ఇదే మన సిద్ధాంతం. ఇదే మనవిధానము. ఇదే మనసాంప్రదాయము.

కాని కాలము తారుమారయింది. శాంతిశాముకత్వమంటే బలహీనతఅనీ సామరస్య ప్రవృత్తి అంటే శక్తిగానితనమనీ, సహజీవన విధానమంటే నిష్క్రియాత్మకమనీ మన పొరుగు దేశమయిన చైనావాలకులు అపార్థం చేసుకున్నారు. అవసరమున్నా లేకున్నా యుద్ధానికే అలవాటుపడ్డ వారయినందున శత్రుదేశమేది అమరుగా కనపడలేదని మిత్రదేశంపైనే తన బలమదాలను ప్రదర్శించబూనారు. ప్రపంచ చరిత్రలో ఇటీవల లెనిన్నడూ కనీవినని అమానుషత్వం, శాడిత్వం, సామ్రాజ్యకాంక్ష వారిపేనన్న శాశ్వత దుష్కీర్తిని సాధించుకున్నారు.

అయితే చైనాసేవల ఆకస్మిక దురాక్రమణకు భారతదేశం మరింతశాకలు తీరిందేకానితలించలేదు. ఛిన్నాభిన్నం కాలేదు. దేశచరిత్రలో ఎన్నడూలేని ఉత్సాహము, ఐక్యభావం, నవచైతన్యము చైనాదండయాత్ర ఫలితముగా వెల్లివిరిశాయి. ఈ నవ చైతన్యాన్ని సంఘటితపరచడమే నేడు మనప్రథమ కర్తవ్యము.

యువకులు వెన్నెముకవంటి వారు

ఏ ఉద్యమమయినా యువజనుల ఉత్సాహముతోను, అనుభవజ్ఞులనలహా సంప్రదింపులతోను ముందుకు సాగుతుంటుంది. కావున నేటి దురాక్రమణను ప్రతిఘటించే కార్యక్రమము కూడా ప్రజా ఉద్యమ స్వరూపము దాల్చవలెనంటే యువకులే వెన్నెముకగా నిలువకతప్పదు.

దేశరక్షణ కార్యక్రమములో యువకులు యేమిచేయాలో చెప్పాలంటే యింతవరకు యువకులు యేమి చేస్తూ వచ్చారో క్లుప్తముగా సమీక్షించడం అసంగతం కాదనుకుంటాను. స్వాతంత్ర్యాన్ని ఒక పారి సాధించామంటే చాలు, అది ఎల్లకాలం సుస్థిరముగా తనంత తానే ఉంటుందన్న భావము మన దేశములో కనీవినము పరోక్షముగా నయినా ప్రజలిందరినిఅంగీకరించాలి స్వాతంత్ర్య సముపార్జన సందర్భంలో అశేషత్యాగాలుచేసి అనంతర దీక్షను ప్రదర్శించిన దేశసేవకులెందరోరంగం నుంచి రాలిపోవడమో తప్పుకోడమో జరిగింది. నేటి యువకులలో చాలా మంది స్వతంత్ర వాతావరణములోనే జన్మించినవారు, బుద్ధి తెలిసిన వారు, స్వాతంత్ర్య ఫలితాలకై పరక్పరము పోటీలు పడుతున్న సందర్భములోనే వారికైతన్య ప్రారంభమైంది. వారు మల్లెపూలలా కనిపించే బియ్యాన్ని మాత్రమే చూచారు. కాని ఎన్నిసారు దున్నితే ఎన్ని నెలలు కష్టపడితే ఎన్ని పడగళ్ళను సహిస్తే యెన్ని కొడవళ్ళతో కోస్తే చివరకెన్ని రోకళ్ళతో దంచితే ఆబియ్యం తయారయ్యాయో తెలుసుకుంటేనే కాని బియ్యం విలువ తెలియదు. కావున భారత స్వాతంత్ర్య సమరచరిత్రను సమగ్రముగా తెలుసుకొని కేవలము మేధాపరముగానే కాక భావనాత్మకముగా ఆనాటి త్యాగపూరిత వాతావరణములో కాదాత్మ్యం పొందడం నేటి యువకుల ప్రథమకర్తవ్యమై యున్నది.

ఒక దేశము యొక్క విదేశాంగ విధానము, ఆ దేశపు అంతరంగికవిధానాన్నే ప్రతిబింబిస్తూఉంటుంది అలాగే ఉండాలి. అలాంటప్పుడు గత పదిహేనేండ్లలో మన విదేశాంగ, అంతరంగిక విధానాలలో బింబ ప్రతిబింబ భావమెంత వరకు కనిపించిందో ప్రపంచ దేశాలన్నింటికీ శాంతి పాఠాలు చెప్పి మనం చిల్లర మల్లర అంతరంగిక వ్యవహారాలలో అశాంతి మార్గాల నవలంబించకూడదు. విశ్వమానవ సమైక్యతను, సమానత్వాన్ని ఉద్ఘోషించిన మనము అడుగడుగునా కుల, మత, వర్గ, వ్యక్తి ద్వేషాలకు అవకాశ మివ్వకూడదు. సర్వ సంగ పరిత్యాగానికి పెట్టినది పేరుగా నిలిచిన మనము క్షుద్ర స్వార్థ విశాలాలకు లొంగిపోరాదు. మరి ఈ కారణాల వలనే మన శాంతి శాముకత్వాన్నీ సామరస్య ప్రవృత్తినీ, సహజీవనవిధానాన్నీ, పువాదిలేనివిగా అపార్థం చేసుకోవడం జరిగిందో యేమో మనము సూక్ష్మముగా పరిశీలించి ఆత్మపరీక్ష చేసుకోవాలి. స్వాభావికంగా ఆదర్శప్రియులయిన యువజనులు దేశంలో అక్కడక్కడ పొడచూపిన అత్యచ్చుతిని, ధ్యేయమువట్ల ఉదాసీనతను మరోసారి తుదముట్టించవలసి ఉంటుంది. ఒకరిని అనుకరించడంకన్న తామే మౌలికముగా ఆలోచించే విధానము అవలంబించడం మంచిది. కొన్ని వ్యవహారాలలో పెద్దలవిధానాలు ధ్యేయాను రూపముగా లేనప్పుడు వారి నమకరించడమే శ్రేయస్కరమవుతుంది.

ఈ విధంగా ధ్యేయ పునఃస్థాపన చేటి యువకుల పరమకర్తవ్యమై యున్నది. దీని వలనే జాతియొక్క మోరల్ ఉన్నతస్థాయినందుకుంటుంది సైన్యానికి ఆయుధాలెంతో, జాతికి చైతన్యమంత. ఒకవైపు యుద్ధంజరుగుతుంటే మనప్రభుత్వవార్తలను మనమే నమ్మకపోవడం, రకరకాల కిరవదంతులను సృష్టించడం-వ్యాప్తంచేయడం ఉదాసీనత కలిగించడం-భయోత్పాతాలు పుట్టించడం- ఇలాంటి చర్యలు ఆలోచితముగానూ, అవాలోచితముగానూ జరుగకుండా యువకులు తగు శ్రద్ధ తీసుకోవాలని ఉంటుంది.

సన్నద్ధత అవసరం

చైతన్యముతో పాటు సన్నద్ధత అవసరము. మనజాతి శారీరకముగా పటిష్ఠము కావలసి ఉంటుంది. శరీర వ్యాయామము క్రీడారంగము, పౌరరక్షణ కార్యక్రమము, సైనిక శిక్షణ- ఇవన్నీ జాతి సన్నద్ధతలో వేర్వేరు మెట్లు. కోట్లాది యువకులు ఈ కార్యక్రమాలలో పాల్గొనవలసి ఉంటుంది. ప్రతి యువకుడొక సైనికుడుగాతయారుకావలసిఉంటుంది గ్రామ గ్రామములో క్రమశిక్షణకు సంబంధించిన అనేక కార్యక్రమాలు రూపొందించవలసి ఉంటుంది.

వ్యవసాయరంగములోకాని పారిశ్రామిక రంగములోకాని, మరే రంగములోకాని ఇంక అలసత్వానికి అస్కారములేదు, అన్ని కార్యక్రమాలు యుద్ధస్థాయిలోనే నడువవలసి ఉంటుంది. గ్రామాల్లో స్వయంసేవకదళాలు, రక్షణశ్రామిక శిబిరాలు పెద్ద ఎత్తున ప్రారంభించే కార్యక్రమము రూపొందించబడుతోంది. ఈ కార్యక్రమాలన్నింటిలో యువజనులదే ప్రముఖపాత్ర ఉంటుందని వేరేచెప్పనవసరములేదు, ఇకమీద గ్రామాల్లో కక్షలకు, అభిప్రాయభేదాలకు, కలహాలకు, ప్రస్తుత అత్యవసర పరిస్థితి ముగిసేవరకైనా స్వస్తిచెప్పవలసి ఉంటుంది. సమైక్య వాతావరణం కల్పించడములో యువకులు కృషిచేస్తేనే కక్షలు సమసిపోగలవు.

ప్రస్తుత యుద్ధవిరమణవల్ల ప్రజల ఉత్సాహము సన్నగిల్లకుండా ప్రత్యేక కృషి చేయవలసి ఉంటుంది.

రక్షణసన్నాహాలు మునుపటివలెనే సాగించడము అవసరము. ఇది అనుకున్నంత సులభముకాదు. యుద్ధ మనస్తత్వములేని భారత ప్రజలు యుద్ధవిరమణకు జరిగిందని తమ ఉత్సాహాన్ని వదలనిచ్చే ప్రమాదము లేకపోలేదు. ప్రజల్లో త్యాగబుద్ధిని ఉత్తేజపరచి, రక్షణకృషిలో తాను భాగస్వామి అనే చైతన్యము ప్రతి వ్యక్తిలో ఉద్భవిస్తేనేతప్ప జాతిఉత్సాహము నిలువడము సాధ్యముకాదు. కావున జాతి ఉత్సాహాన్ని నిలుపుకునే బాధ్యతకూడా సహజముగాఉత్సాహవంతులైన యువజనులే వహించవలసి ఉంటుంది. ఎవరే రంగములో పనిచేస్తున్నా ఇదివరకన్న అధికముగానూ, సమర్థవంతముగానూ పని చేయడమే దేశరక్షణ కృషికి తాను చేస్తున్న సహాయమని గుర్తించే వాతావరణము సృష్టించాలి.

పరిహద్దురేఖపై దిగువ గ్రామాలున్నాయి. పాన్నాల్, గండినరసంపల్లి, అంకిరెడ్డిపల్లి, అడ్రిసపల్లి, కేశవాపూర్ ఉ మరి.

1962 లో ఫిల్ములకు ప్రభుత్వ బహుమతులు

న్యూఢిల్లీ, జనవరి 12

1962 సంవత్సరానికి ఫిల్ములకు ఇచ్చే ప్రభుత్వ బహుమతుల నిమిత్తం 1963 ఫిబ్రవరి 1వ తేదీలోగా ఫిల్ములు పంపుకోవలసిందిగా భారత ప్రభుత్వం కోరింది. ఈమేరకు బహుమతులలో కొన్ని ప్రత్యేక అంశాలుకాయి ఫీచర్ ఫిల్ముల విషయములో నిర్ణీతల సంఘాల నిర్ణయానుసారంగా ఉత్తమ కథ వ్రాసినందుకు రచయితలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు కింద మొట్టమొదటి సారిగా అఖిల భారత మెరిటు సర్టిఫికెట్లు ఇస్తారు. ఇదికాక కుటుంబ నియంత్రణపై తీసిన ఫీచర్ ఫిల్ముకు జనరంజకముగా ఒక అఖిలభారత బహుమతి ఇస్తారు.

బాలల ఫిల్ముల పొడవు ఈ సంవత్సరము 35 మిల్లిమీటర్ల వెడల్పు ఫిల్ము విషయములో 2,500 మీటర్ల నుంచి 3400 మీటర్లకు 16 మిల్లిమీటర్ల వెడల్పు ఫిల్ము విషయములో 1000 మీటర్ల నుంచి 1860 మీటర్లకు పొడిగించబడింది. 1962 సంవత్సరానికి ఫిల్ములకు ప్రభుత్వ బహుమతులకు సంబంధించిన వివరాలు.

1962 సవత్సరానికి ఫిల్ములకు ఇచ్చే ప్రభుత్వ బహుమతులకుగాను 1963ఫిబ్రవరి 1వ తేదీలోగా ఫిల్ములు పంపుకోవలసిందిగా భారత ప్రభుత్వం కోరింది. ఈపోటీకి భారతీయ ఫిల్ములు, చిన్న ఫిల్ములు మాత్రమే పంపాలి. ఈ పోటీ ప్రజలకు ప్రదర్శించవచ్చునని 1962 వ సంవత్సరంలో సెన్సారు బోర్డు సర్టిఫైచేసిన ఫిల్ములకు, 1962 లో తీసిన చిన్న ఫిల్ములకు ఈ పోటీ పరిమితం చేయబడింది. విద్యాసంబంధమైన ఫిల్ముల విషయములో 16 మిల్లీమీటర్ల వెడల్పు ఫిల్ములకు, చిన్న ఫిల్ముల విషయంలో 35 మిల్లిమీటర్ల ఫిల్ములకు ఈపోటీ పరిమితం కాలేదు. 35 మిల్లిమీటర్ల వెడల్పుగల ఫిల్ము విషయములో 3400 మీటర్ల పొడవుకు, 16 మిల్లీమీటర్ల వెడల్పుగల ఫిల్ము విషయములో 1,860 మీటర్ల పొడవుకు మించిఉంటే అది బాలల ఫిల్ము క్రింద పోటీకి పంపడానికి వీలు లేదు. బాలల ఫిల్ము క్రింద పోటీకి పంపబడిన ఫిల్ము ఫీచర్ ఫిల్ముగా పోటీకి పంపడానికి అదేవిధముగా ఫీచర్ ఫిల్ము క్రింద పోటీకి పంపిన ఫిల్ము బాలల ఫిల్ముగా పోటీగా పంపడానికి వీలుపడదు. ఒకసారి ప్రభుత్వ బహుమతిపొందిన ఫిల్ము మళ్ళీ పోటీకి స్వీకరించబడదు. ఒక ఫిల్ము ఒకటి కంటె ఎక్కువ భాషలలో తీసి ఉంటే ఏదో ఒక భాషలో తీసిన ఫిల్ము మాత్రమే పోటీకి పంపుకోవాలి. ఫీచర్ ఫిల్ము, డాక్యుమెంటరీ బాలల లేదా విద్యాసంబంధమైన ఫిల్ములు ఈనాల్గు తరగతులలో ఏదో ఒక దానికి మాత్రమే ఫిల్ముపోటీకి పంపుకోవాలి. అఖిల భారత బహుమతి పొందిన ఫీచర్ ఫిల్ముకు తిరిగి ప్రాంతీయ బహుమతికి స్వీకరించబడదు.

కుటుంబ నియంత్రణపై తీసిన ఫిల్ములకు ఇచ్చే అఖిల భారత బహుమతి నిమిత్తము పోటీకి ఫిల్ములను విడిగా 1963 ఫిబ్రవరి 1వ తేదీలోగా పంపుకోవలసిందని భారత ప్రభుత్వం కోరింది. అయితే ఈఫిల్ములు ప్రజలకు ప్రదర్శించవచ్చునని సెన్సార్ బోర్డు సర్టిఫై చేసినవై ఉండాలి.

ఇందుకు సంబంధించిన నిబంధనావళి ప్రతులు కేంద్ర ఫిల్ము సెన్సార్ బోర్డుకు చెందిన ప్రాంతీయ అధికార్లకు వ్రాసి తెప్పించుకోవచ్చును.

ఈనెల 13వతేదీ సాయంత్రం

సీతాఫల్ మండీలోని నవ్యాంధ్ర కళాకేంద్రంలో శ్రీపోతుకూచి సాంబశివరావు అధ్యక్షతన జరిగే సభలో శ్రీదాశరథి రంగాచార్య రామాయణంపై ఉపన్యసిస్తారు. రామాయణంపై ఉపన్యాసాలు యీ నెల 1వ తారీఖుతో ప్రారంభమయ్యాయి. ప్రతి వారం యివి నిర్వహించ బడుచున్నవి.

13వ టి.వి. సీళ్ల అమ్మకం ఉద్యమం

హైదరాబాదు, జనవరి 12

హైదరాబాదు - సికింద్రాబాదు జంటనగరాలను కలిపే శృంగారమైన టాంక్ బండ్ రోడ్డుపై ఉన్న రంగుల హోర్డింగ్‌లో ప్రేమానురాగాలతో లాలిస్తున్న ఒక స్త్రీమూర్తి మీకు కనిపిస్తుంది. ఇటువంటి దయార్ద్రదృష్టి, ప్రేమానురాగాలు చేలమంది తయరోగులకుకూడా యెంతో అవసరము.

13వ టి.వి. సీళ్లఅమ్మకం ఉద్యమానికి సంబంధించిన భావయుక్తమైన యీ నమోనాను న్యూఢిల్లీలోని భారత క్షయవ్యాధి నిరోధక సంఘం నిర్వాహకులు సముచితంగా ఎన్నిక చేశారు. ప్రస్తుతము యీ ఉద్యమం ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్నది.

ఇక్కడ నెలకొల్పబడిన యీ రంగుల హోర్డింగ్‌ను హైదరాబాదులోని వజీర్ సుల్తానా టొబాకో కంపెనీవారు విరాళంగా ఇచ్చారు.

ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువైన యీ వ్యాధినిరోధనకు మనము సమాయత్తము కాకుండా ఉండము, యీ వ్యాధివల్లకలిగే భయానక అవస్థలు అందరికీ తెలిసినవే కాబట్టి యీక్కడ మళ్లీదీనిని పొక్కిచెప్పాల్సిన అవసరములేదు.

క్షయవ్యాధి నిరోధానికి జాతి చేస్తున్న ప్రయత్నాలు కూడా అందరికీ తెలిసినవే. పరిశోధించబడిన అమూల్యమైన ఓషధులశక్తి ఉడిగిపోక ముందూ యీ ఓషధుల ప్రభావాన్ని కూడా అయింపేశక్తి క్షయవ్యాధికికలుగక ముందూ, మనము అన్నివిధాలైన మార్గాల ద్వారా వ్యాధిని పారాడాలి. యీ విధంగా క్షయవ్యాధి నిరోధక కార్యక్రమంలో అతిక్లిష్టమైనదశలో మనము ఇప్పుడు ఉన్నాము.

ఈ పోరాటములో వ్యాధిగ్రస్తులు, పౌరులు నిర్వహించాల్సిన విధులను గురించి రాష్ట్ర క్షయవ్యాధి నిరోధక సంఘం ప్రచారము కొనసాగిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహింపబడుతున్న యీ 13వ టి.వి.సీళ్ల అమ్మకము ఉద్యమాన్ని యీ వ్యాధికి గురికాని అదృష్టవంతులు విజయవంతము చేసి తద్వారా యీ భయానక వ్యాధికి గురిఅయిన దురదృష్టవంతులయిన రోగులకు సహాయపడాలని విజ్ఞప్తి.

మోటార్ సైకిల్ ప్రమాదంలో ఒక స్త్రీకి గాయాలు

సికింద్రాబాద్, జన 12

తెట్టుగూడా చౌరస్తా సమీపంలో ఒక మోటారు సైకిల్ ప్రమాదవశాత్తు 45 యేండ్ల తయసుగల ఒక స్త్రీనిఢీకొనుటవల్ల ఆమె తలకు కాళ్ళకు గాయాలు తగిలాయి. మోటారు సైకిల్‌ను తన వాహనంతోసహా పరారైనవాడని పోలీసుఅధికారులకు అందిన సమాచారమువల్ల తెలుస్తున్నది. గాయపడ్డ స్త్రీ చికిత్స నిమిత్తము ఆసుపత్రిలో చేర్పబడినది. ఈ సంఘటనను గురించి పోలీసు దర్యాప్తు జరుగుచున్నది.

సెంట్రల్ రైల్వే ప్రకటన

భారతాధ్యక్షుని తరపున ఇండియన్ రైల్వేల చట్టపు 55, 68, సెక్షనులప్రకారం సికింద్రాబాద్, అనౌక్షన్ గుడ్స్ ఆఫీసు నోటీసు బోర్డుపై అంటించిన జాబితా ప్రకారం సికింద్రాబాద్ గుడ్స్ ఆఫీసులో, ఎవరికి చెందని, హక్కులేకుండా వున్నట్టి వస్తువులను 8-2-1963 ఆదివారం ఉ॥ 10-0 గం॥ బహిరంగ వేలములో అమ్మబడును. వేలమునకుగల వస్తువుల రకము, పరిమాణము సరైనవని రుజువుచేయుటకు రైల్వేవారు బాధ్యతవహించరు మరియు వేలమునకు గల వస్తువుల నిలిపివేయుటకు హక్కుగలిగి యున్నారు. అమ్మకమునకు గల వస్తువులను 2-2-1963 శనివారం ఉ॥ 11-00 గం॥ నుండి 1-0 గం॥ మరియు సా॥ 2-0 నుండి 5-0 గం॥ తనిఖీ చేసుకోవచ్చును.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం: తే: 12-1-63

నిలిపివేయబడిన హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశము దారుషఫా మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 18-1-63 శుక్రవారం సా॥ 3-0 గం॥ జరిపి దిగువఅంశము చర్చించబడును.

ఏజెండా నెం: 13 తేది: 12-12-62 లోని 28 నుండి 52 అంశములు.

ఏజెండా నెం: 14 తేది: 18-12-62 లోని 54 నుండి 58 అంశములు.

కార్యదర్శి.

క్రొత్త మ్యూజియం

హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని థియేటర్ ప్రక్కనే "ఆల్ టాయిస్" వారు చిన్న మ్యూజియం పెట్టారు. అందులో కళాహృదయులు ఆరాధించే రకరకాల నాణ్యమైన, అందచందాల బొమ్మలు, విగ్రహాలు, శిల్ప కళాఖండాలు, ప్రదర్శిస్తున్నారు.

వాటిని ప్లాస్టరుతో, కాగితం గుజ్జుతో, కొయ్యలతో చేశారు. ప్రజల అమూల్య సహకారమును, సలహాలను కృతజ్ఞతతో స్వీకరిస్తామని తెలుపుతున్నారు.

నేటి రాత్రి

నరనారాయణుల యుద్ధాన్ని తెరపైచూచి ఆనందించండి.

జయంతి పిక్చర్స్ వారి:

శ్రీ కృష్ణార్జున యుద్ధము

నిర్మాత, దర్శకుడు: కె. వి. రెడ్డి B. Sc. (Hons)

తా: ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, గుమ్మడి, వి. నాగయ్య, ఎస్. వరలక్ష్మి, శ్రీరంజని, భానుదేవి, మిక్కిలినేని, శాంతారావు, చదలవాడ, కుటుంబరావు.

ప్రభాత్ - హైదరాబాద్ — ప్యారడైజ్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 10-30, 2-00, 7-30, 10-45 గం॥

ఆశాభంగము కలుగకుండా మీ సీట్లు అడ్వాన్సుగా బుక్‌చేసుకోండి.

మరియు రామా వరంగల్ — హనుమాన్ రాయ్‌చూర్ — మోహన్ నిజామాబాద్ — సుందర్ ఖమ్మం

—విజయ విడుదల.

పత్రికలు, ప్రేక్షకులు ఏకగ్రీవముగా పొగడుచున్న మహత్తర చిత్రం

సాగర్ - హైదరాబాద్ 18, 14 తేదీలు ప్రతిరోజు 4 ఆటలు: 11-00, 2-30, 7-30, 10-30 గం॥ & మనోహర్ - సికింద్రాబాద్ 18, 14 తేదీలు ప్రతిరోజు 4 ఆటలు: 10-30, 2-30, 6-30, 10-30 గం॥

కళాప్రపూర్ణ థియేటర్స్ వారి..

ఇరుగు పొరుగు

దర్శకత్వం: బి. ఎస్. మూర్తి. — నిర్మాత: సి. విజయసారథి. — సంగీతం: మాస్టర్ వేణు.

తారాగణం: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, జానకి, గుమ్మడి, రేలంగి, సంధ్య, సి. యస్. ఆర్, నిర్మల, బాలయ్య, గిరిజ, శోభన్ బాబు, బాలకృష్ణ, యల్. విజయలక్ష్మి, ఇ. వి.సరోజ, నాగయ్య, రాజకుమారి.

మరియు లక్ష్మి - వరంగల్ — ప్రభాత్ - ఖమ్మంమెట్ — వాణి రిలీజ్

నవయుగ ఫిలింస్ వారి

జాతీయ రక్షణనిధి వారోత్సవం

నేడే చూడండి:

అన్నపూర్ణా వారి తోడికోడళ్ళు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు, రేలంగి, జగ్గయ్య, కన్నాంబ, రాజసులోచన.

దర్శకత్వం: ఆదుర్తి.

దిల్షాద్ - హైదరాబాద్

ఆటల సమయం: 2-00, 7-30, 10-30.

రేపు "తెనాలి రామకృష్ణ"

18-1-63 (శుక్రవారం) ఉ॥ 11-00 గం. గొప్ప విడుదల

ప్రేక్షకుల నానందపరచు అద్భుత సన్నివేశములు, శ్రావ్యమైన పాటలుగల చిత్రం.

చిత్ర సంఘం సమర్పించు:

అప్నా బనాకే దేఖో

దర్శకత్వం: జగదీష్ నిరూల. — సంగీతం: రవి.

తా: ఆషాపారేఖ్, మనోజ్‌కుమార్, సుందర్, అచల, మోహన్ ఛోటి, జానీవిస్కీ, సజ్జన్, నజీర్ హుస్సేన్.

దిల్షాద్ - హైదరాబాద్ ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 7-30, 10-30.

మినర్వా - సికింద్రాబాద్ ఆటలు 2-30, 7-30, 10-30

—దిల్షాద్ విడుదల.

Edited printed and pblished by N. NrothmReddy M for the Golkonda Publication Ltd at Golkonda Pintinrg Press Hyderabad (A. P.)